క్లుప్తంగా

పారదర్శకంగా లాటరీ ప్రక్రియ



లాటరీ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్ కుమార్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

అనంతపురం: జిల్లాలో కల్లు గీత కులాలకు ప్రభుత్వం కేటాయించిన 14 మద్యం షాపులకు సంబంధించి లాటరీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించినట్లు కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్యతో కలసి కల్లు గీత ఏ ఉపకులం వారికి ఏ ప్రాంతం అనే అంశంపై లాటరీ ద్వారా కలెక్టర్ కేటాయింపులు జరిపారు. ఆయా ప్రాంతాల్లో ఎంపికైన ఉపకులాల వారే మద్యం షాపులకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నెల 27న గెజిట్ నోటిఫికేషన్ జారీ అవుతుందని, ఫిబ్రవరి 5వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని వివరించారు. ఫిబ్రవరి 7న కలెక్టరేట్‌లో లాటరీ ప్రక్రియ నిర్వహించి, అర్హులను ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.రామమోహన్‌రెడ్డి, ఏఈఎస్ రేవతి, ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది, కల్లు గీత కులాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

అనంతపురం అర్బన్: నిత్యావసర వస్తువులు కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులపైన, అక్రమంగా నిల్వ చేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా స్థాయి పౌర సరఫరాల జాయింట్ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ నిత్యావసర సరుకులను అక్రమంగా నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టించి ధరల పెంచడానికి ప్రయత్నిస్తుంటారన్నారు. ఎప్పటికప్పుడు గోదాములు, ఎల్‌పీసీ, సీఎస్‌జీ పెట్రోల్ బంకులు, తదితర వాటిపై ఆకస్మిక దాడులు నిర్వహించాలన్నారు. నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. రేషన్‌కార్డుదారులకు చౌక దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు, బియ్యం సక్రమంగా అందేలా చూడాలన్నారు. ఆర్డీఓలు, తహసీల్దార్లు, సీఎస్‌డీటీలు చౌక దుకాణాలు, మండల స్థాయి స్టాక్ పాయింట్లను తనిఖీ చేసి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, ఏబీబీఎస్‌బీ శ్రీనివాస్, రీజనల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ప్రసాద్, వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ శేషాద్రి, డీఎస్‌ఓ రమేష్‌రెడ్డి, ఏఎస్‌ఓ జగన్మోహన్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు

అనంతపురం అర్బన్: ఉత్తమ ఎన్నికల అధికారిగా అవార్డుకు ఎంపికైన కలెక్టర్ వి.వినోద్ కుమార్‌కు సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి నారాయణ స్వామి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కేశవరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.


ఆస్పత్రికి వెళితే ఆపసోపాలే



ఎంఎన్‌ఓ, ఎఫ్ఎన్‌ఓ కోసం ఎదురు చూస్తున్న వృద్ధురాలు

ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో వైద్యం అందని ద్రాక్షలా మారుతోంది. వైద్య సేవలు పొందేందుకు రోగులు ఇబ్బందులు పడుతున్నారు. వైద్యం కోసం సదూర ప్రాంతాల నుంచి రోగులు సర్వజనాస్పత్రికి వస్తుంటారు. అయితే సౌకర్యాల కల్పనలో అధికారులు విఫలమవుతున్నారు. నడవలేని వారి కోసం ప్రత్యేకంగా స్ట్రెచర్, ఎంఎన్‌ఓ, ఎఫ్ఎన్‌ఓలు (క్లాస్-4 సిబ్బంది) అందుబాటులో ఉండటంలేదు. చర్యలు తీసుకోవాల్సిన సూపరింటెండెంట్ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వైద్యం కోసం రోగులు గంటల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆస్పత్రిపై ప్రత్యేక దృష్టిసారిస్తారో లేదో వేచి చూడాలి.

– సాక్షి ఫొటోగ్రాఫర్, అనంతపురం:



ప్రభుత్వాస్పత్రిలోని ఓపీ విభాగం ముందు పడిపోయిన వృద్ధుడికి సపర్యలు చేస్తున్న సెక్యూరిటీ గార్డు



స్ట్రెచర్ లేకపోవడంతో రోగిని నడిపించుకుంటూ తీసుకెళ్తున్న కుటుంబ సభ్యులు

పశు వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

- పశుశాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ రజనీకుమారి



పశువుల మందులు అందజేస్తున్న రజనీకుమారి

అనంతపురం అగ్రికల్చర్/రాప్తాడు: గ్రామగ్రామాన ఈ నెల 20 నుంచి 31వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పాడి రైతులు, జీవాల కాపర్లకు పశు సంవర్ధకశాఖ అడిషినల్ డైరెక్టర్ డాక్టర్ రజనీకుమారి పిలుపునిచ్చారు. పశువైద్య శిబిరాలకు ప్రత్యేక అధికారి హోదాలో రెండు రోజుల పాటు జిల్లాకు వచ్చిన ఆమె... అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి, ఆకుతోటపల్లి, కందుకూరు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన శిబిరాలను పరిశీలించారు. అంటువ్యాధులు, సీజనల్‌వ్యాధులు ప్రబలకుండా ముందుస్తు జాగ్రత్తగా ఈ శిబిరాల్లో అవసరమైన వైద్య చికిత్సలు, మందులు అందజేస్తారని తెలిపారు. ఎలాంటి చిన్న సమస్య వచ్చిన అందుబాటులో ఉన్న వ్యాధి నిర్ధారణ కేంద్రాన్ని సంప్రదించి సరైన చికిత్స చేయించాలన్నారు. అనంతరం స్థానిక డీడీ కార్యాలయంలో అధికారులకు దిశానిర్దేశనం చేశారు. అలాగే రాప్తాడులోని పశువుల ఆస్పత్రిని తనిఖీ చేశారు. రికార్డులు, మందుల నిల్వను పరిశీలించారు. రాప్తాడులో పాడి రైతులు నిర్మించిన మినీ గోకులాలను సందర్శించారు. కార్యక్రమంలో పశుశాఖ జేడీ డాక్టర్ జీపీ వెంకటస్వామి, డివిజన్ డీడీ డాక్టర్ వై.రమేష్‌రెడ్డి, డీఎల్‌డీఏ ఈవో డాక్టర్ టి.సుధాకర్, ఏడీలు, పశువైద్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కారెనక కారు.. వరుసగా నాలుగు కార్ల ఢీ



నుజ్జునుజ్జయిన ఓ కారు

రాప్తాడు: కారు వెనుక కారు... వరుసగా నాలుగు కార్లు ఢీకొన్న ఘటనతో రాప్తాడు శివారులోని 44వ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు స్తంభించాయి. అయితే ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడకపోవడం విశేషం. వివరాలు... శుక్రవారం సాయంత్రం రాప్తాడు శివారులోని ఓ ధాబా వద్ద అనంతపురంలోని నాయక్‌నగర్‌కు వెళ్లే మార్గం నుంచి ఓ కారు ఉన్నఫళంగా జాతీయ రహదారిపైకి దూసుకువచ్చింది. అదే సమయంలో బెంగళూరు వైపుగా వెళుతున్న ఏపీ40 సీజెడ్ 2448 నంబర్ గల మహేంద్రా ఎక్స్‌యూవీ400 కారు డ్రైవర్ గమనించి సడెన్‌గా బ్రేక్ వేయడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే మహేంద్ర కారు వెనుకలే ఒకదాని వెనుక ఒకటి చొప్పున వేగంగా వస్తున్న రెనాల్ట్ క్లైంబర్, ఇన్నోవా (ఏపీ02ఏజీ 6677), హుందాయి ఐ20 కార్లు వరుసగా ఢీకొన్నాయి. ఘటనతో ఒక్కసారిగా అన్ని కార్లలో బెలూన్లు తెరుచుకోవడంతో ఎవరూ గాయపడలేదు. కాగా, ప్రమాదానికి కారణమైన నాయక్ నగర్ వైపు నుంచి జాతీయ రహదారిపైకి దూసుకొచ్చిన కారు డ్రైవర్... వెంటనే అక్కడి నుంచి తన వాహనంతో ఉడాయించాడు. ఘటనలో ఢీకొన్న నాలుగు కార్లూ బాగా దెబ్బతిన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని ప్రమాదానికి గురైన వాహనాలను పక్కకు తొలగించి, ట్రాఫిక్ పునరుద్ధరించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

శ్మశాన వాటికల అభివృద్ధికి చర్యలు



మాట్లాడుతున్న మేయర్ వసీం

అనంతపురం కార్పొరేషన్: నగరంలోని నవోదయ కాలనీకి ఆనుకుని ఉన్న హిందూ శ్మశాన వాటికలో రూ.40 లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మేయర్ వసీం పేర్కొన్నారు. శుక్రవారం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్ రెడ్డితో కలసి హిందూ శ్మశాన వాటికను పరిశీలించారు. మేయర్ మాట్లాడుతూ.. అన్ని శ్మశాన వాటికల్లో లైట్ల ఏర్పాటుతో పాటు ముళ్ల పొదల తొలగింపు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. సమాధుల మధ్యలో కూడా శుభ్రత చేపట్టాలని ఆదేశించారు. నవోదయ కాలనీ శ్మశాన వాటికలో మట్టి రోడ్ల స్థానంలో సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రామాంజనేయులు, అబూసలేహా, సైపుల్లాబేగ్, ఏఈ సాయినాథ్ బాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు కాకర్ల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల బాహాబాహీ

- మంత్రి పయ్యావుల నియోజకవర్గంలో ఘటన
- రెండు వర్గాలుగా విడిపోయి కర్రలతో కొట్టుకున్న వైనం
- రక్తమోడుతూ కుప్పకూలిన క్షతగాత్రులు
- యుద్ధ వాతావరణంలో పోలీసుల ప్రేక్షక పాత్ర



చికిత్స పొందుతున్న వన్నూరుస్వామి



గాయపడిన ధనుంజయ

ఉరవకొండ: పార్టీ కోసం కష్టపడి పనిచేసిన తమను కాదని, గుర్తింపులేని వారికి రేషన్ షాపులు కేటాయించడంతో టీడీపీ నేతల్లో అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడ్డాయి. నీవెంత అంటే నీవెంత అంటూ నాయకులు వర్గాలుగా విడిపోయి పరస్పర దాడులు చేసుకున్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉరవకొండ నియోజకవర్గంలో చోటు చేసుకున్న ఈ ఘటన ప్రస్తుతం చర్చానీయాంశమైంది. స్థానికులు తెలిపిన మేరకు.... విడపనకల్లు మండలం మళాపురం గ్రామంలో రెండు రోజుల క్రితం ఊరి దేవర ఘనంగా నిర్వహించారు. ఆ సమయంలోనే స్థానిక టీడీపీ నేతలు ధనుంజయ, ఓబులేసు రెండు వర్గాలుగా విడిపోయి దుర్భాషలాడుకుంటూ గొడవకు దిగారు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే ఇరువర్గాల వారికి సర్దిచెప్పడంతో అప్పటికి సమస్య సద్దుమణిగింది. ఈ క్రమంలో గురువారం రాత్రి మరోసారి ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుని యుద్ధవాతావరణాన్ని తలపిస్తూ కర్రలతో పరస్పరం కొట్టుకున్నారు. రక్తమోడుతూ పలువురు క్షతగాత్రులు కుప్పకూలారు. అక్కడే ఉన్న పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం తప్ప అడ్డుకోలేక పోవడం గమనార్హం. గ్రామంలో రేషన్ షాపులతో పాటు మద్యం షాపులు, ఇసుక రవాణా, ఇతరత్రా వాటిని పార్టీలో ప్రాధాన్యత లేని వారికి ఇస్తుండడంతో ఇంత కాలం పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలు, నాయకులు జీర్ణించుకోలేకపోయారు. దీంతో గ్రామంలో రెండు వర్గాలుగా విడిపోయి దాడులు చేసుకున్నట్లు తెలిసింది. క్షతగ్రాతులు ఉరవకొండలోని ప్రభుత్వాస్పత్రికి చేరుకుని చికిత్స పొందారు. కాగా, గ్రామంలో ఉద్రిక్తతలు కొనసాగకుండా శుక్రవారం ఉదయం నుంచి సీఐ చిన్నగౌస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బలగాలను రంగంలో దించారు.

న్యాయ సేవలపై అవగాహన

అనంతపురం: జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జి.శివ ప్రసాద్‌యాదవ్ శుక్రవారం జిల్లా జైలు, ఓపెన్ ఎయిర్ జైలు, ప్రభుత్వ బాలుర అబ్జర్వేషన్ హోంను సందర్శించారు. జిల్లా జైలులోని సౌకర్యాలపై ఆరా తీశారు. ఖైదీల ఆరోగ్య పరిస్థితి, వారికి కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. న్యాయ సేవల లభ్యత, అప్పీలు హక్కు, ప్లీ బేరసారాలు, న్యాయ సాయం తదితర అంశాలపై ఖైదీలకు అవగాహన కల్పించారు.

తాగిన మత్తులో కారు డ్రైవర్ వీరంగం

అనంతపురం: ఓ కారు డ్రైవర్ తాగిన మైకంలో వీరంగం సృష్టించాడు. నగరంలోని రఘువీరా టవర్స్ ఎదురుగా ఉన్న ఏడీసీసీ బ్యాంకు వద్ద శుక్రవారం కర్నూలుకు చెందిన ఓ వ్యక్తి.. కారును వేగంగా నడుపుతూ రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టాడు. అనంతపురం నగరానికి చెందిన రామిరెడ్డి కాలికి తీవ్ర గాయమైంది. స్థానికులు డ్రైవర్‌ను పట్టుకునేందుకు ప్రయత్నించగా.. కారును అక్కడే వదిలేసి పారిపోయాడు. ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత అదృశ్యం

అనంతపురం: నగరంలోని ఓ కాలనీకి చెందిన 30 ఏళ్ల వివాహిత ఈనెల 17న అదృశ్యమైనట్లు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందింది. బంధువుల ఇళ్లు, పలుచోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు. కుమారుడు, ఇద్దరు కూతుళ్లను తీసుకుని వెళ్లిపోయినట్లు కుటుంబీకులు తెలిపారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపాలి



వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అనంతకు పుష్పగుచ్ఛం అందిస్తున్న పార్టీ యువజన విభాగం నగరాధ్యక్షుడు శ్రీనివాస్ గురుదత్తా

అనంతపురం కార్పొరేషన్: కూటమి ప్రభుత్వం ఏర్పాటై 7 నెలలు కావస్తోంది. ఎన్నికల హామీల్లో పింఛన్ మినహా మిగతా హామీలను సీఎం చంద్రబాబు విస్మరించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజలకు అండగా నిలబడుదామని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డిని ఆయన నివాసంలో అనంతపురం నియోజకవర్గంలోని వివిధ విభాగాల అనుబంధ సంఘాల అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అనంత మాట్లాడుతూ.. పార్టీ అధిష్టానం మీపై నమ్మకతో పదవులను అప్పగించిందన్నారు. ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలన్నారు. ప్రధానంగా క్షేత్రస్థాయిలో పర్యటించి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో అనంతపురం నియోజకవర్గం యువజన విభాగం నగరాధ్యక్షుడు శ్రీనివాస్ గురుదత్తా, ఎస్టీ విభాగం అధ్యక్షుడు గుజ్జల శివయ్య, మైనార్టీ విభాగం అధ్యక్షుడు షేక్ మన్సూర్ బాషా, ఐటీ విభాగం అధ్యక్షుడు ఎం.పవన్ కుమార్, మేయర్ వసీం, వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, అనుబంధ సంఘాల అధ్యక్షులు సాకే చంద్ర, సైపుల్లాబేగ్, యువజన విభాగం నాయకులు అనిల్ దత్త, సాయి వంశీకృష్ణ, శివారెడ్డి, విక్రమ్ పాల్గొన్నారు.

ఈ-ఆఫీసుతోనే ప్రజలకు సత్వర సేవలు



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ: మారుతున్న కాలంతో సమానంగా సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజలకు సత్వర సేవలందించేందుకు పోటీ పడాలని జెడ్పీ ఉద్యోగులకు జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ పిలుపునిచ్చారు. అనంతపురంలోని జెడ్పీ క్యాంపస్‌లో ఉన్న డీపీఆర్‌సీ భవన్‌లో శుక్రవారం ఈ-ఆఫీస్‌పై శిక్షణ ఇచ్చారు. డిప్యూటీ సీఈఓ జి.వెంకటసుబ్బయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జెడ్పీ చైర్‌పర్సన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి జిల్లాలోని 63 మండలాల ఎంపీడీఓలు పాల్గొన్నారు. గిరిజమ్మ మాట్లాడుతూ.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించిన అన్ని కార్యాలయాల్లోనూ ఈ-ఆఫీస్ అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. దీంతో ప్రతి ఫైలూ నిర్దిష్ట సమయంలో క్లియర్ అవడంతో పాటు సురక్షితంగా ఉంటాయన్నారు. ఈ-ఆఫీస్ అమలుతో ఎక్కడ, ఎవరి వద్ద ఫైలు ఎప్పటి నుంచి పెండింగ్ ఉందనే విషయం సులువుగా తెలిసిపోతుందన్నారు. సకాలంలో మెరుగైన సేవలందించేందుకు దోహదపడే ఈ-ఆఫీస్‌ను కచ్చితంగా అమలు చేయాల్సిందేనని తేల్చిచెప్పారు. ఏఓలు రత్నబాయి, కమ్మ నాగరాజు పాల్గొన్నారు.

వలసల నివారణకు చర్యలు తీసుకోండి



కలెక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ నాయకులు

అనంతపురం అర్బన్: వ్యవసాయ పనులు లేక రైతు కూలీలు, పేదలు జీవనోపాధి కోసం వలసబాట పట్టడంతో గ్రామాలు ఖాళీ అవుతున్నాయని, వలసల నివారణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ వి.వినోద్‌కుమార్‌కు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కేశవరెడ్డి విన్నవించారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కేశవరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి నారాయణస్వామి, తదితరులు కలసి వినతిపత్రం అందజేసి పరిస్థితి వివరించారు. గ్రామాల్లో వ్యవసాయ కూలీలు, పేదల పరిస్థితి దుర్భరంగా ఉందన్నారు. వ్యవసాయ పనులు లేకపోవడంతో కూలీలు, పేదలు ఇతర ప్రాంతాలు, రాష్ట్రాలకు వలస పోతున్నారన్నారు. దీంతో గ్రామాలకు గ్రామాలే ఖాళీ అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని విన్నవించారు. జాబ్ కార్డ్‌తో సంబంధం లేకుండా అడిగిన వారందరికీ ఉపాధిహామీ పనులు కల్పించి, రోజువారీ వేతనం రూ.700 ఇవ్వాలని కోరారు. వ్యవసాయానికి సాగునీరు అందిస్తే ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజకీయ కారణాలతో తొలగించిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బందిపై కక్షసాధింపులు, వేధింపులకు అడ్డుకట్ట వేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు లింగమయ్య, పెద్దయ్య, సంగప్ప, చిన్న రాయుడు, శ్రీనివాసులు, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

అనంతపురం: కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డులోని పెట్రోల్ బంకు వద్ద రోడ్డు దాటుతున్న వృద్ధుడిని ఓ బైక్ ఢీ కొనడంతో ముగ్గురు గాయపడ్డారు. కురుగుంటకు చెందిన శివకుమార్ (60) అనే వృద్ధుడితో పాటు బైక్‌లో వస్తున్న ఉత్తరప్రదేశ్ చెందిన కార్మికులు ఉమేష్ (24), సమీర్ (26) ఇద్దరూ గాయపడ్డారు. గాయపడిన వారిని ప్రభుత్వ సర్వజనాసుపత్రికి తరలించారు.

వెటర్నరీ వైద్యుడికి..

నగర శివారులోని అక్కంపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పాపంపేటకు చెందిన వెటర్నరీ డాక్టర్ గోపాల్‌కు గాయాలయ్యాయి. అక్కంపేటలో పశువులను పరీక్షించి తిరిగి పాపంపేటకు వస్తుండగా.. ఆవుదూడ అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పి కిందపడింది. అనంతపురం ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. అలాగే నగరంలోని ఆదర్శ నగర్‌లో నారాయణస్వామి అనే వ్యక్తికి రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. సాయినగర్‌కు చెందిన ఇతడిని గుర్తు తెలియని వాహనం ఢీకొంది. కేసు నమోదు చేసి ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

'నారాయణ' విద్యార్థి ఆత్మహత్యపై విచారణ చేపట్టాలి



నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు



విద్యార్థి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న రాంభూపాల్

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రాంభూపాల్ డిమాండ్

అనంతపురం ఎడ్యుకేషన్: 'కళాశాల ఫీజులు చెల్లించలేదని గంటల తరబడి నిలబెట్టడంతో మనస్తాపానికి గురైె నారాయణ కళాశాల మూడో అంతస్తు నుంచి విద్యార్థి చరణ్ దూకి మృతి చెందడం బాధాకరం. ఇది ముమ్మాటికీ ప్రేరేపిత ఆత్మహత్యగానే భావించాల్సి వస్తుంది. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలి' అంటూ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రాంభూపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం బత్తలపల్లిలోని విద్యార్థి కుటుంబసభ్యులను ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరమేష్, జిల్లా కార్యదర్శి ఎస్. నాగార్జునతో కలసి రాంభూపాల్ పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆవుల పోషణతో ఇద్దరు కొడుకులను చదివించుకుంటున్న వెంకటనారాయణ కుటుంబానికి తీరని శోకమే మిగిలిందన్నారు. రూ. 28 లక్షలకు పైగా అప్పుల్లో కూరుకుపోయిన ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కళాశాలకు కనీసం రక్షణ ఏర్పాట్లు ఉన్నాయా? లేదో పరిశీలించకుండా అనుమతి ఇచ్చిన అధికారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలను రెసిడెన్షియల్ కళాశాలలుగా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయకపోతే పార్టీలు, విద్యార్థి సంఘాలను కలుపుకుని ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున, జిల్లా ఉపాధ్యక్షుడు దామోదర్, ఎస్కేయూ అధ్యక్ష, కార్యదర్శులు వంశీ, మోహన్ ఉన్నారు.

ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

ఫీజుల ఒత్తిళ్లతో విద్యార్థులను ఆత్మహత్యకు ప్రేరేపిస్తున్న నారాయణ విద్యా సంస్థలను తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని శుక్రవారం అనంతపురంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఉరితాళ్లు మెడకు వేసుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పీఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రతిభ, ఏఐఎస్ఓ రాష్ట్ర కన్వీనర్ నిరంజన్ యాదవ్ మాట్లాడారు. విద్యార్థి చరణ్ ఆత్మహత్యపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు మౌనిక, గంగాధర్, నవీన్, ఈశ్వర్, పవన్ పాల్గొన్నారు.

నిద్ర మత్తు వీడని అధికారులు

కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దాహానికి విద్యార్థులు బలవుతున్నా అధికారులు నిద్ర మత్తు వీడడం లేదని పీడీఎస్‌యూ నాయకులు మండిపడ్డారు. శుక్రవారం అనంతపురంలోని ఓపీడీఆర్ రామకృష్ణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్, జిల్లా అధ్యక్షుడు ఉమేష్, ప్రధాన కార్యదర్శి జి. వీరేంద్రప్రసాద్ మాట్లాడారు. ఫీజు ఒత్తిళ్లతో విద్యార్థి చరణ్ ఆత్మహత్యకు కారణమైన నారాయణ కళాశాలను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి.ప్రసాద్, కోశాధికారి బండారు శంకర్, జిల్లా కమిటీ సభ్యులు ఉదయ్, శ్రీహరి పాల్గొన్నారు.



చీనీ టన్ను రూ.19 వేలు

అనంతపురం మార్కెట్ యార్డులో శుక్రవారం చీనీకాయలు టన్ను గరిష్ట ధర రూ.19 వేలు పలికాయి.



టమాట కిలో రూ.10

కక్కలపల్లి మండీలో శుక్రవారం కిలో టమాట గరిష్ట ధర రూ.10 పలికింది. కనిష్టం రూ.7, సరాసరి ధర రూ.9 ప్రకారం క్రయ విక్రయాలు జరిగాయి.

గరిష్టం/కనిష్టం

35.2°/ 15.5°

జిల్లా అంతటా శుక్రవారం చలి వాతావరణం కొనసాగింది. ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. ఈశాన్యం దిశగా గంటలకు 6 నుంచి 8 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.

న్యూస్‌రీల్

నాల్గో తరగతి ఉద్యోగుల అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు



జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మను కలిసిన నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం ప్రతినిధులు

అనంతపురం సిటీ: పంచాయతీరాజ్ నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా శాఖ అడ్‌హాక్ కమిటీ ఏర్పాటైంది. రాష్ట్ర అధ్యక్షుడు రత్నకుమార్, ప్రధాన కార్యదర్శి రాజేశ్ ప్రభుకుమార్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా అధ్యక్షుడిగా తిప్పేస్వామి, ప్రధాన కార్యదర్శిగా భరత్‌కుమార్, గౌరవాధ్యక్షుడిగా సూర్యనారాయణ, ఉపాధ్యక్షులుగా ప్రసాద్, వెంకటయ్యను ఎంపిక చేశారు. సహాయ కార్యదర్శులుగా జగన్నాథ్, గణేశ్, కోశాధికారిగా శ్రీనివాసులు, కో–ఆప్షన్ సభ్యులుగా రామాంజనేయులు, సరళమ్మ ఎంపికయ్యారు. అడ్‌హాక్ కమిటీ ప్రతినిధులు, సభ్యులు జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మను ఆమె చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. అటెండర్లు, నైట్ వాచ్‌మెన్లకు, డ్రైవర్ల యూనిఫాం మంజూరుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్యను కూడా ఆయన చాంబర్‌లోకి వెళ్లి వారు మర్యాదపూర్వకగా కలిశారు. తమ సమస్యను ఆయనకూ వివరించారు.

వైఎస్సార్‌సీపీలో ఇద్దరిపై సస్పెన్షన్ వేటు



జయం ఫణి



బీపీ ప్రభావతమ్మ

కళ్యాణదుర్గం: వైఎస్సార్ కాంగ్రెస్‌లో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఇద్దరిపై సస్పెన్షన్ వేటు పడింది. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సస్పెండ్ చేస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. సస్పెండైన వారిలో కళ్యాణదుర్గం మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణీంద్ర, బ్రహ్మసముద్రం జెడ్పీటీసీ సభ్యురాలు బీపీ ప్రభావతమ్మ ఉన్నారు.



అనంతపురంలో రీ వెరిఫికేషన్ కోసం వచ్చిన దివ్యాంగులు



❐ నేను పుట్టుకతోనే అంధుడిని. రెండు కళ్లు లేకపోవడంతో పదిహేన్నేళ్ల కిందటే వంద శాతం వైకల్యం కలిగినట్టు ప్రభుత్వం సదరం సర్టిఫికెట్ జారీ చేసింది. నేను పాటలు పాడుకుంటూ వచ్చిన డబ్బుతో నా కుటుంబానికి ఆసరాగా ఉంటున్నాను. తిరుపతిలో సంగీత కచేరీలో ఉన్న నాకు వెరిఫికేషన్ ఉందని నోటీసు ఇచ్చినట్లు చెప్పడంతో హుటాహుటిన ఇబ్బందులు పడుతూ ఇక్కడికి వచ్చాను.

– కృష్ణసాయి, ప్రశాంతినగర్, గుంతకల్లు



❐ నేను అంధుడిని. నా భార్య తాహెరా కూడా మూగ. నేను చిన్న చిన్న కచేరీలు, ఖవ్వాలీ కార్యక్రమాల్లో హార్మోనియం వాయిస్తూ వచ్చిన అరకొర డబ్బుతో జీవనం సాగిస్తున్నా. నాకు వైకల్యశాతం వందతో కూడిన సర్టిఫికెట్ ఉంది. వెరిఫికేషన్ కోసం ఆస్పత్రికి రానూపోనూ ఆటోకు రూ.100 ఖర్చయ్యింది. రెండు గంటల పాటు నిరీక్షించాను. దీంతో ఈరోజు పని కోల్పోవాల్సి వచ్చింది.

– మహమ్మద్ వలి, తిలక్‌నగర్, గుంతకల్లు

ఇవేం కష్టాలు బాబూ

- వైకల్య శాతం పునఃపరిశీలన
- వంద శాతం ఉన్నా వెళ్లాల్సిందే!
- ఆస్పత్రులకు ఉరుకులు పరుగులు
- రవాణా వ్యయంతో ఇబ్బందులు
- సౌకర్యాలు కల్పించని అధికారులు

అనంతపురం మెడికల్/ గుంతకల్లుటౌన్: కూటమి ప్రభుత్వం దివ్యాంగులను ముప్పుతిప్పలు పెడుతోంది. బోగస్ పింఛన్లకు చెక్‌పెట్టేందుకని రీ వెరిఫికేషన్ పేరిట ప్రభుత్వ ఆస్పత్రి చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తోంది. వంద శాతం వైకల్యం ఉన్న వారిని సైతం వెరిఫికేషన్‌కు రప్పిస్తోంది. ఆస్పత్రుల వద్ద దివ్యాంగులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాల్సిన వైద్య విధాన పరిషత్, డీఆర్‌డీఏ అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. శుక్రవారం అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో ఈఎన్‌టీ, సైకియాట్రీ, కంటి సమస్యతో బాధపడుతున్న దివ్యాంగులకు రీ వెరిఫికేషన్ చేపట్టారు. కర్నూలు, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి ఆయా విభాగాల వైద్య నిపుణులు, టెక్నికల్ సిబ్బంది లబ్ధిదారులకు స్క్రీనింగ్ నిర్వహించారు. ప్రతి విభాగం నుంచి రోజూ 50 మంది దివ్యాంగులకు స్క్రీనింగ్ నిర్వహించాలని అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. బర్న్స్ వార్డులో మానసిక దివ్యాంగులు, ఈఎన్‌టీ వార్డులో చెవి, మూగ, గొంతు సమస్యలతో బాధపడుతున్న వారికి, కంటి ఆపరేషన్ థియేటర్ వద్ద కంటి చూపు సమస్యతో బాధపడుతున్న వారికి స్క్రీనింగ్ నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దివ్యాంగులు ఎండలోనే ఉండడం వల్ల నీరసించిపోయారు. శనివారం కూడా దివ్యాంగులకు స్క్రీనింగ్ జరగనుంది. ఇప్పటికైనా నీడ కోసం షామియానాతో పాటు తాగునీటి సౌకర్యం కల్పిస్తారో లేదో చూడాలి.

గుంతకల్లులోనూ...

పెన్షన్ల ఏరివేతలో భాగంగా దివ్యాంగుల వైకల్య శాతం నిర్ధారణ కోసం వైద్య పరీక్షలు, సదరం సర్టిఫికెట్ల పునఃపరిశీలనకు శుక్రవారం గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో క్యాంప్ నిర్వహించారు. దివ్యాంగుల్లో మొదటి విడతగా అంధత్వ పింఛన్లు అందుకుంటున్న వారిని కంటి వైద్యనిపుణులు పరిశీలించారు. గుంతకల్లు మున్సిపాల్టీ పరిధిలో ప్రతి నెలా 1,641 మంది దివ్యాంగులు ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ పొందుతున్నారు. వీరిలో సుమారు 150 మంది పుట్టుకతో అంధులైన వారు, మధ్యలో కంటిచూపు కోల్పోయిన వారు ఉన్నారు. అయితే పింఛన్ వెరిఫికేషన్‌కు రావడానికి అంధులు నానా ఇబ్బందులు పడ్డారు. కనీస రవాణా సదుపాయాలు కల్పించకపోవడంతో కష్టాలు పడ్డారు. ఆటోలకు రూ.150 నుంచి 200 వరకు ఖర్చుచేసి ఆస్పత్రికి చేరుకున్నారు. 15 సంవత్సరాల నుంచి పింఛన్ పొందుతున్నప్పటికీ పునఃపరిశీలన పేరిట ఆస్పత్రికి తిప్పడంపై మదనపడుతున్నారు. నోటీస్ అందుకున్న తరువాత ఆస్పత్రికి వచ్చి పునఃపరిశీలన చేయించుకోకపోతే పింఛన్ తొలగిస్తామని అధికారులు పేర్కొనడంతో అష్టకష్టాలు పడి వచ్చామని లబ్ధిదారులు, వారి వెంట వచ్చిన సహాయకులు వాపోయారు. వివిధ కేటగిరీల కింద పింఛన్ పొందుతున్న దివ్యాంగులను వెరిఫికేషన్ పేరిట ఆస్పత్రులకు తిప్పకుండా వార్డు సచివాలయాలు లేదా ఇంటికెళ్లైనా పరిశీలన చేపట్టాలని వారు కోరుతున్నారు.

391 మందికి రీ వెరిఫికేషన్

అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రి, గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో శుక్రవారం జరిగిన రీ వెరిఫికేషన్‌లో 391 మందికి స్క్రీనింగ్ నిర్వహించినట్లు డీసీహెచ్‌ఎస్ డాక్టర్ పాల్ రవి కుమార్ పేర్కొన్నారు. ఇందులో అనంతపురం సర్వజనాస్పత్రిలో 183 మంది కంటి స్క్రీనింగ్, 71 మంది మూగ, చెవిటి, గొంతు స్క్రీనింగ్, మానసిక స్క్రీనింగ్‌కు 17 మంది, గుంతకల్లులో 120 మంది కంటి స్క్రీనింగ్ చేయించుకున్నట్లు తెలిపారు. శనివారం కూడా రీ వెరిఫికేషన్‌లో భాగంగా దివ్యాంగులకు స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.







అనంతపురం సర్వజనాస్పత్రిలోని ఈఎన్‌టీ విభాగం ముందు ఎండలో అంధుల నిరీక్షణ, బర్న్స్ వార్డు ముందు వెరిఫికేషన్ కోసం దివ్యాంగుల ఎదురుచూపు.. గుంతకల్లులో కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

హెచ్‌డీఎస్ కమిటీ ఏర్పాటు

- 30న తొలి సమావేశం

అనంతపురం మెడికల్: కూటమి ప్రభుత్వం ఏడున్నర నెలల తర్వాత అనంతపురం హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ కమిటీని ఏర్పాటు చేసింది. చైర్మన్‌గా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, వైస్ చైర్మన్‌గా ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, గౌరవ సభ్యులుగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, సభ్యులుగా ఆర్డీటీ హాస్పిటాలిటీ డైరెక్టర్ విశా ఫెర్రర్, వెంకటరమణ, గంగారాం, ఎం.నరసింహులు, రత్నమయ్య నియమితులయ్యారు. హెచ్‌డీఎస్ చైర్మన్ అధ్యక్షతన ఈ నెల 30న తొలి సమావేశం జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వ సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్‌ఎస్ వెంకటేశ్వరరావు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం

అనంతపురం అర్బన్: జాతీయ ఓటర్ల దినోత్సవం జిల్లాస్థాయి కార్యక్రమాన్ని శనివారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారి (డీఈఓ)గా అవార్డు అందుకునేందుకు కలెక్టర్ వినోద్‌కుమార్ విజయవాడ వెళ్లారు. ఈ క్రమంలో జిల్లాస్థాయిలో కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ హాజరవుతారు. ఆయనతో పాటు అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డీఆర్‌ఓ ఎ.మలోల పాల్గొంటారు.

కార్యక్రమాలు ఇలా...

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పలువురికి అవార్డులు, సన్మానాలు చేపట్టనున్నారు. విధుల్లో ఉత్తమ ప్రతిభ చూపిన ఎనిమిది మంది ఎన్నికల డేటా ఎంట్రీ ఆపరేటర్ల (ఈడీఈఓ)కు మెమెంటోలు అందిస్తారు. ఎన్నికల అంశాలపై పాఠశాలల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు ప్రదానం చేస్తారు. తొలిసారి ఓటు హక్కు పొందిన యువతకు ఓటరు గుర్తింపు కార్డులను అందజేస్తారు. వయసు 80 ఏళ్లు దాటిన ఓటర్లలో ఎంపిక చేసిన ఇద్దరిని సన్మానిస్తారు.

27 నుంచి మండలాల్లో కందుల కొనుగోళ్లు

అనంతపురం అగ్రికల్చర్: ఖరీఫ్‌లో రైతులు పండించిన కందులను కొనుగోలు చేసే కార్యక్రమం మొదలైందని మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ పెన్నేశ్వరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) క్వింటా రూ.7,550 ప్రకారం ఈ–క్రాప్ ఆధారంగా కొనుగోళ్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం గుంతకల్లు, ఉరవకొండ, ఆత్మకూరు కేంద్రాల్లో కొనుగోళ్లు చేస్తుండగా... ఈ నెల 27 నుంచి మిగతా అన్ని మండల కేంద్రాల్లోనూ చేపడతామని తెలిపారు. ప్రస్తుతానికి 2,500 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు పేర్కొన్నారు. కొనుగోలు చేసిన 15 రోజుల్లోపు రైతుల అంకౌంట్లలోకి సొమ్ము జమ చేస్తామని తెలిపారు.

పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి

అనంతపురం టౌన్: పరిశ్రమల ఏర్పాటు కోసం యువ పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని కలెక్టర్ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా పరిశ్రమల కార్యాలయంలో 54వ పరిశ్రమల ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు అన్ని శాఖల అధికారులూ కృషి చేయాలన్నారు. 2023–27 పారిశ్రామిక పాలసీని మరింతగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. సింగిల్‌విండో పోర్టల్‌లో పరిశ్రమల స్థాపన కోసం చేసుకున్న దరఖాస్తులను వెంటనే ఆమోదం తెలిపే విధంగా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలన్నారు. పీఎంఈజీపీ పథకం ద్వారా మంజూరైన యూనిట్లకు వెంటనే రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎల్‌డీఎంను ఆదేశించారు. జిల్లాలోని ఏపీఐఐసీ పార్క్‌ల్లో నూతన పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని జోనల్ మేనేజర్‌ను ఆదేశించారు. పరిశ్రమల ఏర్పాటు కోసం వచ్చే పారిశ్రామిక వేత్తలకు సకాలంలో స్థలాల కేటాయింపుతోపాటు మౌలిక వసతులను కల్పించే విధంగా చూడాలన్నారు. స్టాండ్ అప్ ఇండియా కింద ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఎటువంటి సెక్యూరిటీ లేకుండా రుణాలను సకాలంలో మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని 5 యూనిట్లకు రూ. 14.73లక్షల రాయితీ అందించేందుకు ఆమోదం తెలిపారు. అనంతరం పరిశ్రమల కార్యాలయంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ, పరిశ్రమల శాఖ జీఎం శ్రీధర్, వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, కమర్షియల్ ట్యాక్స్ డీసీ మురళీ మనోహర్, విద్యుత్ శాఖ ఎస్‌ఈ సంపత్‌కుమార్, ఎల్‌డీఎం నరసింగరావు, ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ కేశవులు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోని, డీఆర్‌డీఏ పీడీ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

విద్యా శాఖలో నూతన సంస్కరణలు





మాట్లాడుతున్న పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, హాజరైన అధికారులు, ప్రధానోపాధ్యాయులు

- వచ్చే విద్యా సంవత్సరంలో జీఓ 117 రద్దు
- ప్రాథమికోన్నత పాఠశాలల్లో టెన్త్ వరకు చాన్స్
- సమీక్షలో పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు

అనంతపురం: విద్యాశాఖలో నూతన సంస్కరణలు తీసుకొస్తున్నట్లు పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు తెలిపారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో శుక్రవారం ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన ఎంఈఓలు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖాధికారులతో సమావేశం నిర్వహించారు. పాఠశాల విద్య కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 3, 4, 5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ నేపథ్యంలో సదరు జీఓ 117ను వచ్చే విద్యా సంవత్సరం (2025–26)లో రద్దు చేసి, విద్యా శాఖలో సంస్కరణలు అమలు చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో 44 వేల ప్రభుత్వ పాఠశాలలు, 14వేలు ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 35 లక్షల మంది విద్యార్థులుంటే, ప్రైవేట్ పాఠశాలల్లో ఇంతకు మించి విద్యార్థులు చదువుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులకు ఆసక్తి కలిగేలా ఉపాధ్యాయులు వ్యవహరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో 1.68 లక్షల మంది ఉపాధ్యాయులు ఉన్నా.. బోధన సక్రమంగా జరగలేదన్న విమర్శలు ఉన్నాయన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలలు లేకుండా చేయాలనే ఉద్దేశంతోనే ప్రాథమిక పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా చేస్తున్నామన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఏడో తరగతి వరకే చదివే అవకాశం ఉండడంతో బాలికలు ఏడో తరగతి తర్వాత బడి మానేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రాథమికోన్నత పాఠశాలల్లో పదో తరగతి వరకు చదివే అవకాశం కల్పిస్తే బాలికల అక్షరాస్యత శాతం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో అనంతపురం కలెక్టర్ వినోద్ కుమార్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, ఆర్జేడీ శామ్యూల్, డీఈఓ ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మీడియాకు అనుమతి నిరాకరణ:

కీలకమైన విద్యాశాఖ సమీక్ష సమావేశానికి మీడియా ప్రతినిధులను అనుమతించలేదు. ఏకోపాధ్యాయ పాఠశాలలను రద్దు చేసి, ఉపాధ్యాయ పోస్టులు కోత పెట్టేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో ఎంఈఓలకు అవగాహన కల్పించడానికి విద్యాశాఖ కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఈ అంశాలన్నీ బయటకు రాకుండా ఉండేందుకే మీడియాను సమావేశంలోకి అనుమతించలేదన్న విమర్శలు ఉన్నాయి.

కర్రలు చేతపట్టి కబ్జా

- ఎమ్మెల్యే దగ్గుపాటి పేరిట బెదిరింపులు
- అప్రూవల్ ప్లాట్లలో దౌర్జన్యంగా జేసీబీలతో చదును
- ఫొటోలు చిత్రీకరించబోయిన వారిపై దాడికి యత్నం
- కర్రలు చేతబట్టి మరీ దాడులకు తెగబడుతున్న వైనం
- బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు



కబ్జాకు వచ్చిన వ్యక్తులు

అనంతపురం క్రైం: అధికార పార్టీ నేతలు ఆదాయం కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. బెదిరింపులు, కబ్జాలు, దందాలు, సెటిల్‌మెంట్లు బాహాటంగా చేస్తున్నారు. ఓపెన్ స్థలాలు కనిపిస్తే కబ్జా చేసేస్తున్నారు. పైసాపైసా కూడబెట్టి కొనుగోలు చేసిన స్థలాలను గద్దల్లా తన్నుకుపోతుంటే బాధితులు విలవిల్లాడిపోతున్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిధిలో ఇలాంటివి నిత్యకృత్యంలా మారిపోతున్నా పట్టించుకునే నాథులు లేరు. తాజాగా ఎ.నారాయణపురం పంచాయతీలోని సోమనాథ్‌నగర్‌లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనుచరులమంటూ కర్రలు చేతపట్టి హల్‌చల్ చేశారు. ప్రైవేటు ప్లాట్లలోకి ప్రవేశించి జేసీబీలతో స్థలాలనూ చదును చేయించారు. అసలు ఆ స్థలాలకు సంబంధించిన డాక్యుమెంట్లు వారివద్ద లేకపోయినా దౌర్జన్యం చేస్తూ బాధితులకు నరకయాతన చూపిస్తూ పైశాచికానందం పొందుతున్నారు.

విలువైన స్థలాలపై కన్ను

ఎ.నారాయణపురం పంచాయతీ పరిధిలోని రూ.కోట్లు విలువ చేసే స్థలాల కబ్జాకు అధికార పార్టీకి చెందిన నేతలు స్కెచ్ వేశారు. సర్వే నంబరు 209–1లో 28 సెంట్లు, 209–2లో 2.83 ఎకరాలు, 210–2బీలో 1.58 ఎకరాల్లో వడ్డే వెంకటరాముడుతో పాటు మరో ఇద్దరు వ్యక్తులు వెంచర్ ఏర్పాటు చేసి.. అందులో ప్లాట్లు వేసి విక్రయించారు. వీటిలో కొంత స్థలం ఎమ్మెల్యే అనుచరులుగా చెప్పుకుంటున్న పవన్‌తో పాటు అమర్‌నాథ్‌చౌదరి కొనుగోలు చేసినట్లు చెబుతున్నారు. 1980లోనే ఈ స్థలాలను అసలైన యజమానులు అమ్ముకున్నారు. అనంతరం పలువురి చేతులు మారుతూ వచ్చాయి. ఎక్కువగా ఆరు, నాలుగు సెంట్ల విస్తీర్ణంతో ప్లాట్లుగా వేసి విక్రయించారు. ప్రస్తుతం ఈ స్థలం తమదేనంటూ అడుగుపెట్టిన వారు మొత్తం భూమిని చదును చేసి ఎలాంటి సర్వే చేయించకుండా పోల్స్ నాటుతున్నారు. ఇదేంటని బాధితులు నిలదీస్తే ఎమ్మెల్యే పేరు చెప్పి బెదిరింపులకు దిగుతున్నారు. శుక్రవారం ప్రైవేటు వ్యక్తులు కర్రలు చేతపట్టుకుని ఉండటంతో స్థానికులు వారిని చూసి భయాందోళనకు గురయ్యారు. బాధితుల్లో ఒకరైన రంగన్న కుమారుడు, వారి సమీప బంధువు ఇక్కడి తతంగాన్ని సెల్‌ఫోన్‌లో తీసేందుకు ప్రయత్నించగా కబ్జాదారులు దాడికి యత్నించారు. ఈ విషయమై బాధిత కుటుంబ సభ్యులు నాల్గవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోలీసులతో కబ్జాదారుల దర్జా

కర్రలు చేతపట్టుకుని జేసీబీలతో చదును చేయిస్తున్నారని 112 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయగానే పోలీసులు రంగంలోకి దిగారు. అక్కడ కబ్జాదారులు బిర్యానీలు తింటూ తారసపడ్డారు. మీరు స్టేషన్‌కు రావాలని చెప్పిన పోలీసులకు.. 'మేము ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మనుషులం' అని చెప్పారు. అనంతరం మా లీడరుతో మాట్లాడండని పోలీసులకు ఫోన్ ఇచ్చారు. అవతలి వ్యక్తి ఎవరో తెలియదుగాని పోలీసులను 'మీ పేరు ఏంటి? ఎక్కడ పని చేస్తారు?' అని ఆరా తీశాడు. అనంతరం సదరు పోలీసులకు నిమిషాల వ్యవధిలో అపరిచిత వ్యక్తులతో ఫోన్ చేయించారు. పోలీసులు ఇరువర్గాల వారినీ స్టేషన్‌కు రావాలని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయారు. కాగా కబ్జాదారులు మాత్రం ప్లాట్లలో పోల్స్ నాటే పనిని పూర్తి చేశారు.

న్యాయం కోసం పోరాడతాం



“ మేము 1991లో నాలుగు సెంట్ల స్థలం కొనుగోలు చేశాం. ఇప్పుడు ఎవరో అమర్‌నాథ్ చౌదరి అనే వ్యక్తి వచ్చి ఈ స్థలాలు తమవని అంటున్నారు. నాలుగు రోజులుగా సైట్‌లో పని చేస్తున్నారట. మాకు ఇప్పుడే తెలిసి వచ్చాం. పక్కా డాక్యుమెంట్లు మావద్ద ఉన్నాయి. కబ్జాకోరుల నుంచి మా స్థలాలను మాకిప్పించండి. మాకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతాం.

– విజయ్‌కుమార్, బాధితుడు

మా స్థలాన్ని చదును చేశారు



మాకు నాలుగు సెంట్ల స్థలం ఉంది. ప్రస్తుతం ఈ స్థలాన్ని ఎవరో వచ్చి చదును చేశారు. అలా సరిహద్దులు తొలగించడం కరెక్టు కాదు కదా? అందుకనే 112 (పోలీస్) నంబరుకు కాల్ చేశాం. వారి స్థలం ఉంటే ముందుగానే సర్వే చేయించుకుని మా అందరికీ నోటీసులిచ్చి హద్దులు ఏర్పాటు చేసుకోవాలి. అలా చేయకుండా మా స్థలాలను కూడా చదును చేయించి ఇది కూడా మాదే అన్నట్లుగా వ్యవహరించడం సరైంది కాదు. న్యాయబద్ధంగా పోరాడుతాం. – సురేఖ

కబ్జా చేసి బెదిరింపులా..?



మేమంతా 30 ఏళ్ల క్రితం కొన్న ప్లాట్లివి. ఇప్పుడెవరో వచ్చి ఈ స్థలాలు మావని బెదిరిస్తే ఎలా? ఇంకా చాలామంది స్థలాల యజమానులకు విషయం తెలియదు. సుమారు 80 ప్లాట్లు ఉన్నాయి. ఎవరెవరు ఎక్కెడెక్కడున్నారో కూడా తెలియదు. ప్రైవేటు ప్లాట్లను మా అనుమతి లేకుండా చదును చేసి మళ్లీ సర్వే చేయిస్తామని చెప్పడం ఎంత వరకు కరెక్టు అని అడుగుతున్నాం. పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించాం. సర్వే చేయించుకున్నాక రండని పోలీసులు చెప్పారు. మాకు న్యాయం జరగక పోతే జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, న్యాయస్థానాలను ఆశ్రయించాలనుకున్నాం.

– హరినాథ్‌రెడ్డి

గణతంత్ర వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

అనంతపురం అర్బన్: పండుగ వాతావరణంలో గణతంత్ర వేడుకలు నిర్వహించాలని, ఇందుకు అనుగుణంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అధికారులను ఆదేశించారు. ఈ నెల 26న గణతంత్ర వేడుకల కోసం పోలీసు పరేడ్ మైదానంలో చేపట్టిన ఏర్పాట్లను ఎస్పీ జగదీష్‌తో కలిసి జేసీ పరిశీలించి వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. శకటాలు, స్టాళ్ల ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. మైదానంలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ ఎ.మలోల, ఆర్డీఓ కేశవనాయుడు, డిప్యూటీ కలెకర్లు ఆనంద్, తిప్పేనాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



పరేడ్ మైదానంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న జేసీ శివ్ నారాయణ్ శర్మ, ఎస్పీ జగదీష్

క్లుప్తంగా

పారదర్శకంగా లాటరీ ప్రక్రియ


లాటరీ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్ కుమార్

అనంతపురం: జిల్లాలో కల్లు గీత కులాలకు ప్రభుత్వం కేటాయించిన 14 మద్యం షాపులకు సంబంధించి లాటరీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించినట్లు కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్యతో కలసి కల్లు గీత ఏ ఉపకులం వారికి ఏ ప్రాంతం అనే అంశంపై లాటరీ ద్వారా కలెక్టర్ కేటాయింపులు జరిపారు. ఈ నెల 27న గెజిట్ నోటిఫికేషన్ జారీ అవుతుందని, ఫిబ్రవరి 5వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఫిబ్రవరి 7న కలెక్టరేట్‌లో లాటరీ ప్రక్రియ ద్వారా అర్హులను ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.రామమోహన్‌రెడ్డి, ఏఈఎస్ రేవతి, ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది, కల్లు గీత కులాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

అనంతపురం అర్బన్: నిత్యావసర వస్తువులు కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులపై, అక్రమంగా నిల్వ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జేసీ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లాస్థాయి పౌర సరఫరాల జాయింట్ కమిటీ శుక్రవారం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఎప్పటికప్పుడు గోదాములు, ఎల్‌పీజీ, సీఎన్‌జీ పెట్రోల్ బంకులు, తదితర వాటిపై ఆకస్మిక తనిఖీలు చేపట్టాలన్నారు. నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, ఏబీబీఎస్‌బీ శ్రీనివాస్, రీజనల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ప్రసాద్, వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ శేషాద్రి, డీఎస్‌ఓ రమేష్‌రెడ్డి, ఏఎస్‌ఓ జగన్మోహన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విధుల్లో ప్రతిభ చాటాలి


డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణతో పదోన్నతులు పొందిన ఎస్‌ఐలు

కర్నూలు కల్చరల్: విధుల్లో ప్రతిభ చాటి పోలీసు శాఖకు ఖ్యాతి తేవాలని ఎస్‌ఐలుగా పదోన్నతి పొందిన ఏఎస్‌ఐలకు కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ పిలుపునిచ్చారు. ఇటీవల ఎస్‌ఐలుగా పదోన్నతులు పొందిన ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన 1991 బ్యాచ్‌కు చెందిన తొమ్మిది మంది ఏఎస్‌ఐలు శుక్రవారం డీఐజీ కోయ ప్రవీణ్‌ను మర్యాదపూర్వకంగా కలసి మాట్లాడారు.

బతకనేర్పిన విద్య


విద్యార్థినులు తయారు చేసిన పేపర్ ఫ్లవర్ బొకే, వాల్ హ్యాంగర్


ఉరవకొండ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో పనికిరాని వస్తువులతో బొమ్మలు తయారు చేస్తున్న విద్యార్థినులు

- చదువుతో పాటు వృత్తి విద్యలో రాణిస్తున్న ఉరవకొండ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినులు
- వ్యర్థాలతో అందమైన గృహోపకరణాలు


చార్టుపై ప్లానెట్ సెల్‌ను తయారు చేస్తున్న విద్యార్థిని

ఉరవకొండ: ప్రాథమికోన్నత దశలోనే చదువుతో పాటు చేతి వృత్తులపై శిక్షణ పొందుతూ ఉజ్వల భవితకు పునాదులు వేసుకుంటున్నారు ఉరవకొండలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఎస్సీ గురుకుల పాఠశాల విద్యార్థినులు. వ్యర్థమంటూ పడేసిన వస్తువులు వారి చేతిలో అద్భుత కళాకృతులుగా రూపుదిద్దుకుంటున్నాయి. ప్రదర్శనకు ఉంచిన ప్రతిసారీ సందర్శకులను అబ్బుర పరుస్తున్నాయి. కేవలం గృహోపకరణాలే కాదు.. ఉపాధ్యాయుల పర్యవేక్షణలో పాఠ్యాంశాలకు సంబంధించిన కృత్యాలను చేసి ఆ గురుకుల పాఠశాలలో చేరబోయే భావితరాలకు విద్యను సులభతరం చేస్తుండడం విశేషం. వ్యర్థాలతో సుందరమైన గృహోపకరణాలు చేయడమే కాక... కుట్లు, అల్లికతో బ్యాగులూ తయారీ చేసి ఆకట్టుకుంటున్నారు. ఇటీవల జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రాఫ్ట్ పోటీల్లో ఉరవకొండ ఎస్సీ గురుకుల పాఠశాల విద్యార్థినులు పాల్గొని పలు బహుమతులు కైవసం చేసుకున్నారు. పాత చీరలపై కొత్త డిజైన్లు వేసి పునః వినియోగానికి అందుబాటులోకి తీసుకురావడంలో నిష్ణాతులుగా ఎదిగారు. ఇక్కడ విద్యార్థినులు చేతివృత్తులపై పొందిన శిక్షణ... వారి భవిష్యత్తుకు ఉపాధి మార్గం కానుండడం విశేషం.


అట్టముక్కలతో యోగాసనాల భంగిమలు తయారు చేసిన విద్యార్థినులు

ఆత్మస్థైర్యం పెరిగింది



చిత్తు కాగితాలు, వ్యర్థాలతో అందమైన నెమలి బొమ్మలు, డాల్ఫిన్, పిల్లి బొమ్మలు చేయడం నేర్చుకున్నా. వాటిని చూసి అందరూ మెచ్చుకున్నారు. చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగం రాకపోయినా చేతి వృత్తితో ఉపాధి పొందవచ్చుననే ఆత్మస్థైర్యం ఇప్పుడు నాలో ఉంది. చేతివృత్తులపై మాకు శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులకు ఎంతో రుణపడ్డాం.

– కావ్యశ్రీ, 10వ తరగతి విద్యార్థిని

చక్కగా నేర్చుకుంటున్నారు



ఇక్కడి విద్యార్థినులకు కుట్లు, అల్లికలతో పాటు చిత్రలేఖనం, వ్యర్థాలతో అందమైన గృహోపకరణాల తయారీపై శిక్షణ ఇస్తున్నాం. విద్యార్థినులు సైతం ఎంతో ఆసక్తిగా నేర్చుకుంటున్నారు. ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌తో పాటు పీడీ అంజలి, మీనాల ప్రోత్సాహంతోనే ఈ విజయం సాధ్యమైంది. ఇక్కడ విద్యార్థులు నేర్చుకున్న ప్రతి అంశమూ భవిష్యతుల్లో వారి ఉపాధికి దోహదపడుతుంది.

– కుళ్లాయమ్మ, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్

విద్యతో పాటు చేతివృత్తులపై శిక్షణ



ఇక్కడ విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందజేస్తుండడంతో ఏటా టెన్త్, ఇంటర్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నాం. అలాగే విద్యార్థినుల్లో దాగి ఉన్న సృజనను వెలికితీసేలా చేతివృత్తులపై శిక్షణ ఇస్తున్నాం. వ్యర్థాలతో అందమైన గృహోపకరణాలను చేయడమే కాకుండా పాఠ్యాంశాలకు సంబంధించిన కృత్యాలు రూపొందించి ఆకట్టుకుంటున్నారు. వీరు చేసిన పాఠ్యాంశాల కృత్యాలు భవిష్యత్తులో ఇక్కడ చేరే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం కానున్నాయి.

– జ్ఞానప్రసూన, ప్రిన్సిపాల్, అంబేడ్కర్ గురుకుల పాఠశాల, ఉరవకొండ

వలసల నివారణకు చర్యలు తీసుకోండి

అనంతపురం అర్బన్: వ్యవసాయ పనులు లేక రైతు కూలీలు, పేదలు జీవనోపాధి కోసం వలసబాట పట్టడంతో గ్రామాలు ఖాళీ అవుతున్నాయని, వలసల నివారణకు చర్యలు చేపట్టాలనికలెక్టర్ వి.వినోద్‌కుమార్‌కు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కేశవరెడ్డి విన్నవించారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కేశవరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి నారాయణస్వామి, తదితరులు కలసి వినతిపత్రం అందజేసి పరిస్థితి వివరించారు. గ్రామాల్లో వ్యవసాయ కూలీలు, పేదల పరిస్థితి దుర్భరంగా ఉందన్నారు. వ్యవసాయ పనులు లేకపోవడంతో కూలీలు, పేదలు ఇతర ప్రాంతాలు, రాష్ట్రాలకు వలస పోతున్నారన్నారు. దీంతో గ్రామాలకు గ్రామాలే ఖాళీ అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. జాబ్ కార్డ్‌తో సంబంధం లేకుండా అడిగిన వారందరికీ పనులు కల్పించి, రోజువారీ వేతనం రూ.700 ఇవ్వాలని కోరారు.


కలెక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ నాయకులు

వ్యవసాయానికి సాగునీరు అందిస్తే ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజకీయ కారణాలతో తొలగించిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు లింగమయ్య, పెద్దయ్య, సంగప్ప, చిన్నరాయుడు, శ్రీనివాసులు, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

- పశుశాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ రజనీకుమారి

అనంతపురం అగ్రికల్చర్/రాప్తాడు: గ్రామగ్రామాన ఈ నెల 20 నుంచి 31వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పాడి రైతులు, జీవాల కాపర్లకు పశు సంవర్ధకశాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ రజనీకుమారి పిలుపునిచ్చారు. పశువైద్య శిబిరాలకు ప్రత్యేక అధికారి హోదాలో రెండు రోజుల పాటు జిల్లాకు వచ్చిన ఆమె... అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి, ఆకుతోటపల్లి, కందుకూరు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన శిబిరాలను పరిశీలించారు. అంటువ్యాధులు, సీజనల్‌వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ శిబిరాల్లో అవసరమైన వైద్య చికిత్సలు, మందులు అందజేస్తారని తెలిపారు. ఎలాంటి చిన్న సమస్య వచ్చిన అందుబాటులో ఉన్న


పశువుల మందులు అందజేస్తున్న రజనీకుమారి

వ్యాధి నిర్ధారణ కేంద్రాన్ని సంప్రదించి సరైన చికిత్స చేయించాలన్నారు. అనంతరం స్థానిక డీడీ కార్యాలయంలో అధికారులకు దిశానిర్దేశనం చేశారు. అలాగే రాప్తాడులోని పశువుల ఆస్పత్రిని తనిఖీ చేశారు. రికార్డులు, మందుల నిల్వను పరిశీలించారు. రాప్తాడులో పాడి రైతులు నిర్మించిన మినీ గోకులాలను సందర్శించారు. కార్యక్రమంలో పశుశాఖ జేడీ డాక్టర్ జీపీ వెంకటస్వామి, డివిజన్ డీడీ డాక్టర్ వై.రమేష్‌రెడ్డి, డీఎల్‌డీఏ ఈవో డాక్టర్ టి.సుధాకర్, ఏడీలు, పశువైద్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ-ఆఫీసుతోనే ప్రజలకు సత్వర సేవలు

- జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ


మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ: మారుతున్న కాలంతో సమానంగా సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజలకు సత్వర సేవలందించేందుకు పోటీ పడాలని జెడ్పీ ఉద్యోగులకు జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ పిలుపునిచ్చారు. అనంతపురంలోని జెడ్పీ క్యాంపస్‌లో ఉన్న డీపీఆర్‌సీ భవన్‌లో శుక్రవారం ఈ-ఆఫీస్‌పై శిక్షణ ఇచ్చారు. డిప్యూటీ సీఈఓ జి.వెంకటసుబ్బయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జెడ్పీ చైర్‌పర్సన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి జిల్లాలోని 63 మండలాల ఎంపీడీఓలు పాల్గొన్నారు. గిరిజమ్మ మాట్లాడుతూ.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించిన అన్ని కార్యాలయాల్లోనూ ఈ-ఆఫీస్ అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. దీంతో ప్రతి ఫైలూ నిర్దిష్ట సమయంలో క్లియర్ అవడంతో పాటు సురక్షితంగా ఉంటాయన్నారు. ఈ-ఆఫీస్ అమలుతో ఎక్కడ, ఎవరి వద్ద ఫైలు ఎప్పటి నుంచి పెండింగ్ ఉందనే విషయం సులువుగా తెలిసిపోతుందన్నారు. ప్రజలకు సకాలంలో మెరుగైన సేవలందించేందుకు దోహదపడే ఈ-ఆఫీస్‌ను కచ్చితంగా అమలు చేయాల్సిందేనని తేల్చిచెప్పారు. ఏఓలు రత్నబాయి, కమ్మ నాగరాజు పాల్గొన్నారు.

మహిళను ఏమార్చి రూ. 50 వేలు అపహరణ

గుత్తి: ఓ మహిళను ఏమార్చి ఆమె ఏటీఎం కార్డు ద్వారా రూ.50 వేలు అపహరించిన ఘటన గుత్తిలో సంచలనం రేకెత్తించింది. వివరాలు... పెద్దవడుగూరు మండలం గుత్తి అనంతపురం గ్రామానికి చెందిన గర్భిణి వేదవతి గురువారం గుత్తి ఆర్టీసీ బస్టాండ్‌లో ఇండియన్ ఏటీఎం కేంద్రంలో డబ్బు డ్రా చేసుకోవడానికి ప్రయత్నించింది. అయితే ఆమెకు డబ్బు డ్రా చేయడం తెలియకపోవడంతో ఓ ఆగంతకులు సాయం చేస్తున్నట్లు నటించి, ఆమెకు ఏటీఎం కార్డు మార్చి మరొకటి ఇచ్చాడు. ఆ తర్వాత ఆమె ఏటీఎం కార్డును ఉపయోగించి రూ. 50 వేలు నగదు డ్రా చేశాడు. విషయాన్ని ఆలస్యంగా గుర్తించిన బాధితురాలు శుక్రవారం ఉదయం గుత్తి పోలీసులకు ఫిర్యాదు చేసింది. సీసీ ఫుటేజీలు పరిశీలించి కేసు నమోదు చేస్తామన్న పోలీసులు సాయంత్రమైన ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో బాధితురాలు తీవ్ర ఆందోళనకు గురైంది. తనకు న్యాయం చేసే అంశంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేసింది.

మహిళ దుర్మరణం


మృతురాలు తిప్పక్క

బ్రహ్మసముద్రం: ద్విచక్ర వాహనం అదుపు తప్పి కిందపడిన ఘటనలో బ్రహ్మసముద్రం మండలం పిల్లలపల్లికి చెందిన కురుబ తిప్పక్క (54) దుర్మరణం పాలైంది. శుక్రవారం ఉదయం గుమ్మఘట్టలో ఉన్న తన కుమార్తెను చూసేందుకు వెళ్లిన ఆమె... సాయంత్రం తన పెద్దకుమారుడు హనుమంతరాయుడితో కలసి ద్విచక్రవాహనంపై తిరుగు ప్రయాణమైంది. మార్గమధ్యంలో కళ్లు తిరిగి కిందపడి అక్కడికక్కడే మృతిచెందింది.

టీడీపీ నాయకుల బాహాబాహీ

- మంత్రి పయ్యావుల నియోజకవర్గంలో ఘటన
- రెండు వర్గాలుగా విడిపోయి కర్రలతో కొట్టుకున్న వైనం
- రక్తమోడుతూ కుప్పకూలిన క్షతగాత్రులు
- యుద్ధ వాతావరణంలో పోలీసుల ప్రేక్షక పాత్ర


చికిత్స పొందుతున్న వన్నూరుస్వామి


గాయపడిన ధనుంజయ

ఉరవకొండ: పార్టీ కోసం కష్టపడి పనిచేసిన తమను కాదని, గుర్తింపులేని వారికి రేషన్ షాపులు కేటాయించడంతో టీడీపీ నేతల్లో అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడ్డాయి. నీవెంత అంటే నీవెంత అంటూ నాయకులు వర్గాలుగా విడిపోయి పరస్పర దాడులు చేసుకున్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉరవకొండ నియోజకవర్గంలో చోటు చేసుకున్న ఈ ఘటన ప్రస్తుతం చర్చనీయాంశమైంది. స్థానికులు తెలిపిన మేరకు.... విడపనకల్లు మండలం మళాపురం గ్రామంలో రెండు రోజుల క్రితం ఊరి దేవర ఘనంగా నిర్వహించారు. ఆ సమయంలోనే స్థానిక టీడీపీ నేతలు ధనుంజయ, ఓబులేసు రెండు వర్గాలుగా విడిపోయి దుర్భాషలాడుకుంటూ గొడవకు దిగారు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే ఇరువర్గాల వారికి సర్దిచెప్పడంతో అప్పటికి సమస్య సద్దుమణిగింది. ఈ క్రమంలో గురువారం రాత్రి మరోసారి ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుని యుద్ధ వాతావరణాన్ని తలపిస్తూ కర్రలతో పరస్పరం కొట్టుకున్నారు. రక్తమోడుతూ పలువురు క్షతగాత్రులు కుప్పకూలారు. అక్కడే ఉన్న పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం తప్ప అడ్డుకోలేక పోవడం గమనార్హం. గ్రామంలో రేషన్ షాపులతో పాటు మద్యం షాపులు, ఇసుక రవాణా, ఇతరత్రా వాటిని పార్టీలో ప్రాధాన్యత లేని వారికి ఇస్తుండడంతో ఇంత కాలం పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలు, నాయకులు జీర్ణించుకోలేకపోయారు. దీంతో గ్రామంలో రెండు వర్గాలుగా విడిపోయి దాడులు చేసుకున్నట్లు తెలిసింది. క్షతగ్రాతులు ఉరవకొండలోని ప్రభుత్వాస్పత్రికి చేరుకుని చికిత్స పొందారు. కాగా, గ్రామంలో ఉద్రిక్తతలు కొనసాగకుండా శుక్రవారం ఉదయం నుంచి సీఐ చిన్నగౌస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బలగాలను రంగంలో దింపారు.

కారెనక కారు... వరుసగా నాలుగు కార్ల ఢీ


నుజ్జునుజ్జయిన ఓ కారు

రాప్తాడు: కారు వెనుక కారు... వరుసగా నాలుగు కార్లు ఢీకొన్న ఘటనతో రాప్తాడు శివారులోని 44వ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు స్తంభించాయి. అయితే ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడకపోవడం విశేషం. వివరాలు... శుక్రవారం సాయంత్రం రాప్తాడు శివారులోని ఓ ధాబా వద్ద అనంతపురంలోని నాయక్‌నగర్‌కు వెళ్లే మార్గం నుంచి ఓ కారు ఉన్నఫళంగా జాతీయ రహదారిపైకి దూసుకువచ్చింది. అదే సమయంలో బెంగళూరు వైపుగా వెళుతున్న ఏపీ40 సీజెడ్ 2448 నంబర్ గల మహేంద్రా ఎక్స్‌యూవీ400 కారు డ్రైవర్ గమనించి సడెన్‌గా బ్రేక్ వేయడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే మహేంద్ర కారు వెనుకలే ఒకదాని వెనుక ఒకటి చొప్పున వేగంగా వస్తున్న రెనాల్ట్ క్లైంబర్, ఇన్నోవా (ఏపీ02ఏజీ 6677), హుందాయి ఐ20 కార్లు వరుసగా ఢీకొన్నాయి. ఘటనతో ఒక్కసారిగా అన్ని కార్లలో బెలూన్లు తెరుచుకోవడంతో ఎవరూ గాయపడలేదు. కాగా, ప్రమాదానికి కారణమైన నాయక్ నగర్ వైపు నుంచి జాతీయ రహదారిపైకి దూసుకొచ్చిన కారు డ్రైవర్... వెంటనే అక్కడి నుంచి తన వాహనంతో ఉడాయించాడు. ఘటనలో ఢీకొన్న నాలుగు కార్లూ బాగా దెబ్బతిన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని ప్రమాదానికి గురైన వాహనాలను పక్కకు తొలగించి, ట్రాఫిక్ పునరుద్ధరించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

‘నారాయణ’ విద్యార్థి ఆత్మహత్యపై విచారణ చేపట్టాలి



నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు


విద్యార్థి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న రాంభూపాల్

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రాంభూపాల్ డిమాండ్

అనంతపురం ఎడ్యుకేషన్: ‘కళాశాల ఫీజులు చెల్లించలేదని గంటల తరబడి నిలబెట్టడంతో మనస్తాపానికి గురై నారాయణ కళాశాల మూడో అంతస్తు నుంచి విద్యార్థి చరణ్ దూకి మృతి చెందడం బాధాకరం. ఇది ముమ్మాటికీ ప్రేరేపిత ఆత్మహత్యగానే భావించాల్సి వస్తుంది. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలి’ అంటూ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రాంభూపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం బత్తలపల్లిలోని విద్యార్థి కుటుంబసభ్యులను ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరమేష్, జిల్లా కార్యదర్శి ఎన్. నాగార్జునతో కలసి రాంభూపాల్ పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆవుల పోషణతో ఇద్దరు కొడుకులను చదివించుకుంటున్న వెంకటనారాయణ కుటుంబానికి తీరని శోకమే మిగిలిందన్నారు. రూ. 28 లక్షలకు పైగా అప్పుల్లో కూరుకుపోయిన ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కళాశాలకు కనీసం రక్షణ ఏర్పాట్లు ఉన్నాయా? లేదో పరిశీలించకుండా అనుమతి ఇచ్చిన అధికారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలను రెసిడెన్షియల్ కళాశాలలుగా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయకపోతే పార్టీలు, విద్యార్థి సంఘాలను కలుపుకుని ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున, జిల్లా ఉపాధ్యక్షుడు దామోదర్, ఎస్కేయూ అధ్యక్ష, కార్యదర్శులు వంశీ, మోహన్ ఉన్నారు.

ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

ఫీజుల ఒత్తిళ్లతో విద్యార్థులను ఆత్మహత్యకు ప్రేరేపిస్తున్న నారాయణ విద్యా సంస్థలను తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని శుక్రవారం అనంతపురంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఉరితాళ్లు మెడకు వేసుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పీఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రతిభ, ఏఐఎస్‌ఓ రాష్ట్ర కన్వీనర్ నిరంజన్ యాదవ్ మాట్లాడారు. విద్యార్థి చరణ్ ఆత్మహత్యపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు మౌనిక, గంగాధర్, నవీన్, ఈశ్వర్, పవన్ పాల్గొన్నారు.

నిద్ర మత్తు వీడని అధికారులు

కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దాహానికి విద్యార్థులు బలవుతున్నా అధికారులు నిద్రమత్తు వీడడం లేదని పీడీఎస్‌యూ నాయకులు మండిపడ్డారు. శుక్రవారం అనంతపురంలోని ఓపీడీఆర్ రామకృష్ణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్, జిల్లా అధ్యక్షుడు ఉమేష్, ప్రధాన కార్యదర్శి జి. వీరేంద్రప్రసాద్ మాట్లాడారు. ఫీజు ఒత్తిళ్లతో విద్యార్థి చరణ్ ఆత్మహత్యకు కారణమైన నారాయణ కళాశాలను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి.ప్రసాద్, కోశాధికారి బండారు శంకర్, జిల్లా కమిటీ సభ్యులు ఉదయ్, శ్రీహరి పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

యాడికి: జీవితంపై విరక్తితో ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు... నంద్యాల జిల్లా అవుకు మండలం కోనాపురం గ్రామానికి చెందిన చుక్కల నాగిరెడ్డి, శైలజ(39) దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. యాడికి మండలం గుడిపాడు వద్ద ఉన్న ఓ సిమెంట్ కర్మాగారంలో మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న నాగిరెడ్డి గత 12 ఏళ్లుగా ఇక్కడే క్వార్టర్స్‌లో కుటుంబసభ్యులతో కలసి నివాసముంటున్నారు. శుక్రవారం ఉదయం విధులకు వెళ్లిన ఆయన సాయంత్రం ఇంటికి చేరుకున్నాడు. అప్పటికే ఇంట్లో ఫ్యాన్‌కు వేసుకున్న ఉరికి విగతజీవిగా కనిపించిన భార్య శైలజను గమనించి చుట్టుపక్కల వారి సాయంతో హుటాహుటిన తాడిపత్రిలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. కాగా, ఆమె ఆత్మహత్యకు కారణం తెలియాల్సి ఉంది. ఘటనకు సంబంధించి మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.



GRAND OPENING IN ANANTAPUR
25th January | Saturday | 04:59 PM
విజేత
Fresh Healthy Living
INAUGURATION BY
Shri Daggupati Venkata Prasad Garu
MLA Ananthapur
Shri Ambica Laxminarayana Garu
Member of Parliament Ananthapur
Shri B K Parthasarathi Garu
Member of Parliament Hindupur
Shri Paritala Sriram Garu
TDP Incharge - Dharmavaram Constituency
Shri MS Raju Garu
Madakasira MLA & TTD Board Member
On Purchase of ₹999/- Get VIJETHA PREMIUM SUGAR 1KG ₹52/- FREE
OFFERS VALID FROM 4th TO 6th JANUARY 2025 ONLY.
Fresh Healthy Living
Freedom Sunflower Oil 5L Jar
Vijetha Premium Sugar 1kg
Aashirvaad Whole Wheat Atta 5+1kg
MRP. 1337/-
VIJETHA PRICE ₹1089 ONLY
SAVE ₹248
TOMATO LOCAL — PER KG Vijetha Price ₹9
CABBAGE — PER KG Vijetha Price ₹15
CAULIFLOWER — PER PC Vijetha Price ₹15
KADDU (BOTTLE GOURD) — PER KG Vijetha Price ₹19
POTATO — PER KG Vijetha Price ₹29
ONION RED — PER KG Vijetha Price ₹29
KIWI FRUIT REGULAR — PER PC Vijetha Price ₹29
VIJETHA WHOLE WHEAT ATTA 1KG / 5KG — MRP ₹ 90/445 Vijetha Offer BUY 1 GET 1 FREE
BASMATHI RICE LOOSE — PER KG Vijetha Price ₹89
SUGAR LOOSE — PER KG Vijetha Price ₹39
URAD ROUND LOOSE — PER KG Vijetha Price ₹119
TOOR DAL LOOSE — PER KG Vijetha Price ₹139
IDLY RAWA LOOSE — PER KG Vijetha Price ₹39
TSF MILK BREAD 450G/ PAV BUN /CAKE 200G/ MUFFINS / DONUT 160G (SELECTED RANGE) — Vijetha Offer BUY 1 GET 1 FREE
AADHAAR SUNFLOWE OIL 1LTR POUCH — MRP ₹ 160 Vijetha Price ₹135 ONLY
FORTUNE SUNFLOWER OIL 1LT POUCH — MRP ₹ 165 Vijetha Price ₹139 ONLY
ORIGINAL KIMIA DATES / ELEPHANT DATES KIMJO / ASRA KIMIA DATES 400G BOX — Vijetha Offer BUY 1 GET 1 FREE
JERSEY DOODH PEDA 190G/ BADAM MILK 185ML PET — MRP ₹ 40-199 Vijetha Offer BUY 1 GET 1 FREE
SUNFEAST YIPPEE NOODLES MAGIC MASALA 420G — MRP ₹ 90 Vijetha Offer ₹35 OFF ON MRP
SUNFEAST MOMS MAGIC CASHEW & ALMOND COOKIES 94.5G — MRP ₹ 35 Vijetha Offer BUY 1 GET 1 FREE
3ROSES NATURAL CARE TEA POWDER 500G — MRP ₹ 470 Vijetha Offer ₹35 OFF ON MRP
PARACHUTE COCONUT OIL 600ML — MRP ₹ 296 Vijetha Offer ₹75 OFF ON MRP
SUNSILK SHAMPOO STUNNING BLACK SHINE 650ML — MRP ₹ 809 Vijetha Offer BUY 1 GET 1 FREE
REXONA SOAP COCONUT& OLIVE 150G* 3PC SET — MRP ₹ 267 Vijetha Offer ₹75 OFF ON MRP
PEPSODENT 2IN1 TOOTH PASTE 150G*2 PACK — MRP ₹ 250 Vijetha Offer BUY 1 GET 1 FREE
SURF EXCEL SOAP 200G*4PC SET — MRP ₹ 125 Vijetha Offer ₹15 OFF ON MRP
VIM SOAP ANTI SMELL WITH PUDINA 200G*5PC SET — MRP ₹ 130 Vijetha Offer ₹20 OFF ON MRP
TRELLIS INSPIRATION FLAT TAWA FT 285 — MRP ₹ 1195 Vijetha Price ₹599 ONLY
OFFERS VALID ON 25th & 26th JANUARY 2025 ONLY. VISIT OUR STORE FOR MANY MORE OFFERS
scan for location
Vijetha Supermarkets Pvt. Ltd.
Telangana • Andhra Pradesh
Maruthi Nagar 80 Feet Road Opp. Y.V Shiva Reddy House, Beside Mythrivanam Hotel, Anantapur, Andhra Pradesh - 515001. Ph.: 91543 63466
vijethasupermarkets
VijethaSuperMarketsPvtLtd
SINCE 1999

సోలో ట్రావెల్ సో బెటర్!

నేడు నేషనల్ టూరిజమ్ డే



పర్యటనలకు మనదేశం పుట్టిల్లు. తీర్థయాత్రలు మన సంస్కృతిలో భాగం. పర్యటన... ఒక పాఠం... రచనకు అదే మూలం. జీవన వైవిధ్యత అధ్యయనానికి ఓ మాధ్యమం. పర్యటనలు ఒత్తిడి నుంచి సాంత్వన కలిగిస్తాయి. జీవితాన్ని కొత్తగా చూడడానికి కళ్లు తెరిపిస్తాయి. అణగారిన జీవితేచ్ఛను తిరిగి చిగురింపచేస్తాయి. అందుకే... ఫ్రెండ్స్‌తో టూర్‌లు... ఫ్యామిలీ టూర్‌లు... అలాగే... మహిళల సోలో ట్రావెల్స్ కూడా పెరిగాయి.

మహిళలు ఒంటరిగా పర్యటనలు చేయడానికి సందేహించాల్సిన అవసరమేలేదిప్పుడు. ప్రపంచంలో మనుషులందరినీ కలిపే భాష ఇంగ్లిష్. మనదేశంలో పర్యటనలైనా, విదేశీ పర్యటనలైనా ఇంగ్లిష్ భాష వస్తే చాలు. అనర్గళంగా మాట్లాడే నైపుణ్యం లేకపోయినప్పటికీ మనకు అవసరమైన సమాచారాన్ని అడగగలగడం, చెప్పింది అర్థం చేసుకోవడం తెలిస్తే చాలు. సేఫ్టీ, సెక్యూరిటీ నియమాలు పాటిస్తూ ప్రయాణం కొనసాగిస్తే మహిళలు ఒంటరిగా ప్రయాణించినా సరే ఎటువంటి ఇబ్బందులూ ఎదురు కావన్నారు రజని లక్కా. ఆత్మవిశ్వాసం ఉండాలి, కనీసం ఆత్మవిశ్వాసంతో ఉన్నట్లు కనిపించి తీరాలి. బిత్తర చూపులు చూస్తే మోసగించేవాళ్లు అక్కడిక్కడే ప్రత్యక్షమవుతారు. మరో తప్పనిసరి జాగ్రత్త ఏమిటంటే సహ ప్రయాణికులతో కూడా డబ్బు లావాదేవీలు చేయకూడదు. అలాగే పర్యటనను ఆస్వాదించాలంటే లగేజ్ తక్కువగా ఉండాలి. ట్రావెల్ ఇన్సూరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి. సోలోగా పర్యటనకు వెళ్లిన వాళ్లు ఇంట్లో వాళ్లకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తుండాలి. అయితే లైవ్ లొకేషన్స్ ఇతరులకు ఎవ్వరికీ షేర్ చేయవద్దు. సోషల్‌మీడియాలో లైక్‌ల కోసం తాపత్రయపడి టూరిస్ట్ ప్లేస్‌లో ఫొటోలు తీసుకుని గంటకో పోస్ట్ పెడుతూ ఉంటే మన కదలికలు ఎప్పటికప్పుడు ప్రపంచానికి తెలిసిపోతుంటాయి. మనల్ని ఎవరైనా రహస్యంగా వెంటాడుతున్నట్లయితే చేజేతులా వారికి దారి చూపించినట్లవుతుంది. పర్యటన వివరాలను సోషల్ మీడియాలో ఫాలోవర్స్‌తో షేర్ చేయాలనుకుంటే పర్యటన పూర్తయి ఇంటికి వచ్చిన తర్వాత పోస్ట్ చేసుకోవచ్చు. ఇలాంటి కొన్ని జాగ్రత్తలతో ఒంటరిగా ప్రయాణం చేయవచ్చని చెబుతున్నారు జెన్నిఫర్. మనవాళ్లకు అడ్వెంచర్ టూర్‌లు చేయడం కంటే నియమాలను ఉల్లంఘించడంలో సాహసాన్ని ప్రదర్శిస్తుంటారు. ఫొటోగ్రఫీ నిషేధం అన్న చోట ఫొటోలు తీసుకుంటారు. సెక్యూరిటీ కళ్లు కప్పి నిషేధిత ప్రదేశాల్లోకి, డేంజర్ జోన్‌లలోకి దొంగ చాటుగా వెళ్లే ప్రయత్నం చేస్తుంటారు. అలాంటి ప్రయత్నాలు ప్రమాదకరం మాత్రమే కాదు నేరం కూడా. పర్యటనను ఆస్వాదించడం కూడా ఒక కళ. ఎప్పటికీ వన్నె తగ్గని కళ.

సురక్షితంగా వెళ్లిరావచ్చు!



ఒంటరి పర్యటనలు ఆస్వాదించే వారి సంఖ్య పెరుగుతోంది. కెనడాలో మాంట్రియల్‌లో నేను ప్రయాణించిన టూరిస్ట్ బస్‌లో తొమ్మిది దేశాల వాళ్లున్నారు. అంత మందిలో ఇద్దరు మినహా అంతా సోలో ట్రావెలర్సే. అయితే వెళ్లే ముందు పర్యటనకు వెళ్లే ప్రదేశం గురించి ప్రాథమిక వివరాలైనా తెలుసుకోవాలి. ఇప్పుడు ఇంటర్నెట్, జీపీఎస్ సౌకర్యాలున్నాయి కాబట్టి స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు, ధైర్యంగా ఒంటరి ప్రయాణాలు చేయవచ్చు. భద్రంగా వెళ్లి, సంతోషంగా తిరిగి రాగలిన పరిస్థితులున్నాయి.

– రజని లక్కా, సోషల్ యాక్టివిస్ట్

మనదేశం ప్రపంచానికి ప్రతీక

కశ్మీర్‌లో తప్ప సోలో ట్రావెలర్‌గా మరెక్కడా నాకు ఇబ్బంది ఎదురుకాలేదు. తమిళనాడు ప్రజలు సింపుల్‌గా ఉంటారు. 76 దేశాల్లో పర్యటించిన తరవాత నాకనిపించిందేమిటంటే... ప్రపంచంలో ఉన్నవన్నీ మనదేశంలో ఉన్నాయి. మనదేశంలో లేనిది ప్రపంచంలో మరెక్కడా లేదు. గుజరాత్‌లోని కచ్ ప్రాంతం బొలీవియాను తలపిస్తుంది. మన దగ్గర ఎడారులు, హిమాలయాలు, బీచ్‌లు ఒక్కొక్కటి ఒక్కోదేశంలో ప్రత్యేకమైన టూరిస్ట్ ప్లేస్‌ను తలపిస్తాయి. ఆర్కిటెక్చర్ పరంగా తమిళనాడు ఆలయాలు, రాజస్థాన్ కోటలకు ప్రపంచంలో మరేవీ సాటి రావు.

– పానుగోటి నీలిమ, ట్రావెలర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్

ట్రావెల్ లైట్... ట్రావెల్ సేఫ్

ఈశాన్య రాష్ట్రాలు మినహా దేశమంతటా పర్యటించాను. ఏడు దేశాలు కూడా చూశాను. మనల్ని మనం మరింత క్షుణ్ణంగా అర్థం చేసుకోగలిగింది పర్యటన ద్వారానే. సోలో ట్రావెల్ అయితే మన అభిరుచికి తగినట్లు టూరిస్ట్ ప్రదేశాలను ఎంచుకోవచ్చు. ఇప్పుడు పర్యటనలకు సౌకర్యాలు బాగున్నాయి. సోలో ట్రావెల్‌లో అన్నీ మనమే సమకూర్చుకోవడం కష్టం అనిపిస్తే టూర్ ప్యాకేజ్‌లో వెళ్లవచ్చు. ఎక్కడికి వెళ్తే ఆ ప్రదేశంలో స్థానికులతో కలిసిపోతున్నట్లుగా ఉండాలి. మనల్ని మనం ఎక్స్‌పోజ్ చేసుకునే ప్రయత్నం చేయరాదు. ఆ ప్రదేశానికి సరిపోని వస్త్రధారణ, మాటల ద్వారా ఇతరుల దృష్టి మన మీద సులువుగా పడుతుంది. ప్రమాదాలు కూడా అక్కడి నుంచే మొదలవుతాయి. సోలో ట్రావెల్ చేసే మహిళలు జాగ్రత్తగా ఉండాల్సింది ఈ విషయంలో మాత్రమే.



– జెన్నిఫర్ అల్ఫాన్స్, డైరెక్టర్

– వాకా మంజులారెడ్డి, సాక్షి ఫీచర్స్ ప్రతినిధి

మీసాలు.. గడ్డాలకు భేషైన తైలాలు





మింగ మెతుకు లేదు గాని మీసాలకు సంపెంగ నూనె అని మనకో సామెత ఉంది. స్తోమతకు మించి డాబులొలికే దిలాసారాయుళ్ల తీరును ఎద్దేవా చేయడానికి పుట్టిన సామెత అది. ఆనాటి సమాజంలో సంపన్నులైన పెద్దమనుషులు మీసాలకు సంపెంగ నూనెలు, ఇతరేతర సుగంధ తైలాలను పూసుకుంటూ, దర్జా ప్రదర్శించేవారు. ఇదివరకు కాస్త వయసు మళ్లినవాళ్లే ఏపుగా గడ్డాలు పెంచేవాళ్లు. ఇటీవలి కాలంలో కుర్రాళ్లు కూడా ఎడాపెడా గడ్డాలు పెంచేసుకుంటున్నారు. కొందరు అడ్డదిడ్డంగా గడ్డాలు పెంచుకుంటూ, చిరిగిన జీన్స్ తొడుక్కుని వీథుల్లో ఆవారాగా తిరుగుతుంటే, ఇంకొందరు సూటు బూట్లు ధరించి, పద్ధతిగా గడ్డాలను రకరకాల తీరుల్లో కత్తిరించుకుంటూ, గడ్డాలు దట్టంగా పెరగడానికి నానా రకాల పోషక తైలాలు వాడుతున్నారు. గడ్డాల మీద యువతరం మోజు గమనించిన మార్కెట్ శక్తులు ఊరుకుంటాయా? యువకుల మోజును సొమ్ము చేసుకోవడానికి గడ్డాల పోషణకు ప్రత్యేకంగా రూపొందించిన రకరకాల తైలాలను మార్కెట్‌లో ముంచెత్తుతున్నాయి. బియర్డ్ ఆయిల్స్, బియర్డ్ క్రీమ్స్ పురుషుల సౌందర్య ఉత్పత్తులలో కీలకంగా మారిపోయాయి. తలకు రాసుకునే హెయిరాయిల్స్, బ్రిలియంటైన్స్, జెల్స్‌తో పోల్చుకుంటే మీసాలు గడ్డాలకు పూసుకునే బీర్డ్ ఆయిల్స్, క్రీమ్స్ ధరలు నాలుగైదు రెట్లు ఎక్కువగా ఉంటున్నా, గడ్డాలరాయుళ్లు ఏమాత్రం వెనుకాడటం లేదు.

మంచి ఆరోగ్యాన్ని తేగలవు



చలికాలం మొదలు కాగానే మార్కెట్టులో విరివిగా కనిపించే వాటిలో తేగలు ఒకటి. వీటిని కొన్ని ప్రాంతాలలో గేగులు అని అంటారు. వీటిని తినేందుకు కొందరు ఇష్టపడరు. అయితే తేగల్లో ఆరోగ్య పోషకాలు పుష్కలంగా వున్నాయి. అవేంటో తెలుసుకుంటే ఇప్పుడైనా వీటిని తినేందుకు త్వరపడతారు.

తేగలను ఉడికించి మిరియాలు, ఉప్పు అద్దుకుని తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు. తేగలు తింటే బరువు తగ్గడంతోపాటు కాన్సర్ కూడా దూరం అవుతుంది. అలాగే తేగలను ఉడికించి చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకుని పిండి కొట్టి, కొబ్బరిపాలు, బెల్లం, ఏలకుల పొడి చేర్చి తీసుకుంటే కొలెస్ట్రాల్ ఇట్టే కరిగిపోతుంది.

తేగలపిండితో రొట్టెలు చేసుకుని తినొచ్చు. ఇందులోని పీచు జీర్ణక్రియకు ఎంతగానో తోడ్పడుతుంది. పెద్ద పేగుల్లో మలినాలను చేరకుండా చేస్తుంది. టాక్సిన్లను తొలగిస్తుంది. ఇందులోని కాల్షియం ఎముకలకు బలాన్నిస్తుంది. మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. రక్తంలో తెల్ల కణాలను వృద్ధి చేస్తుంది. శరీరానికి చలువనిచ్చి, నోటిపూతను తగ్గిస్తుంది. తేగలను పాలలో ఉడికించి ఆ పాలను చర్మానికి పూతలా రాసుకుంటే చర్మం మిలమిలలాడుతుంది.

తేగలు దొరికే రోజుల్లో పిల్లలకు రెగ్యులర్‌గా వీటిని పెడితే ఎముకల ఎదుగుదలకు దోహదపడుతుంది. తాటి తేగలను మధుమేహం ఉన్న వారు కూడా తినవచ్చు. రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రించి మధుమేహాన్ని అదుపు చేస్తుంది. రక్తం తక్కువగా ఉండి అనీమియాతో బాధపడుతున్నవారు ఈ సీజన్‌లో వచ్చే తేగలను తింటూ ఉంటే మంచి ఫలితం కనపడుతుంది.

మంచిది కదా అని అతిగా తింటే మాత్రం చెరుపు చేస్తుంది.

● యోగా



ఎముకల బలానికి అధో ముఖం

ఎముకలు, కండరాలను బలోపేతం చేయడానికి, అకస్మాత్తుగా పడిపోయే ప్రమాదాన్ని నివారించగల శక్తి అధో ముఖానానికి ఉంది. రోజూ ఈ ఆసనాన్ని దినచర్యలో భాగం చేస్తూ ఉంటే మైండ్, బాడీ చురుకుదనం పెరుగుతుంది.

ఇలా వేయాలి....

● మ్యాట్ పైన లేదా నేలపైన నిటారుగా నిల్చొని చేతులను పైకి స్ట్రెచ్ ఉంచాలి. తర్వాత నడుం భాగం వంచుతూ, చేతులను పూర్తిగా నేలమీద ఆనించాలి. ● చేతులను పాదాలకు దూరంగా తీసుకెళుతూ త్రికోణాకారంలో ఉండాలి. ● కాలి వేళ్ల మీద ఉంటూ మడమలను పైకి లేపాలి. శరీర బరువు చేతులు, కాలి ముని వేళ్ల మీద ఉంటుంది. ● నిమిషం సేపు ఇదే భంగిమలో ఉండాలి. తిరిగి యథాస్థితికి రావాలి. ఇలా ఒకటి నుంచి 3 సార్లు ఈ ఆసనాన్ని పునరావృతం చేయాలి.

ఈ ఆసనం వేయటానికి మొదట్లో కాస్త కష్టంగా వున్నా రోజూ సాధన చేస్తూ ఉంటే సులువవుతుంది. వెన్నెముక, కాళ్ళను బలోపేతం చేస్తుంది. అదే విధంగా ఏకాగ్రత పెంచి, ఒత్తిడి నుండి రిలీఫ్‌ని ఇస్తుంది. అజీర్తి సమస్యలు దూరమవుతాయి. నడుము నొప్పి తగ్గుతుంది. ఆస్టియోపోరోసిస్ సమస్య నుండి రక్షిస్తుంది. సైనస్, ఆస్తమా, పీరియడ్స్‌లో వచ్చే సమస్యల నుంచి రిలీఫ్‌ని ఇస్తుంది. ఇన్ని ప్రయోజనాలని ఈ ఆసనం ద్వారా పొందవచ్చు.

సాక్షి సినిమా

వేసవిలో జాట్



● సన్నీ డియోల్

బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్ హీరోగా టాలీవుడ్ దర్శకుడు గోపీచంద్ మలినేని తెరకెక్కించిన హిందీ చిత్రం 'జాట్'. రణదీప్ హుడా, వినీత్ కుమార్ సింగ్, సయామీ ఖేర్, రెజీనా కసాండ్రా ఇతర పాత్రల్లో నటించారు. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకాలపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్, టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం రిలీజ్ డేట్ ఫిక్స్ అయింది. ఈ చిత్రాన్ని వేసవిలో ఏప్రిల్ 10న విడుదల చేయనున్నట్లు శుక్రవారం ప్రకటించి, కొత్త పోస్టర్ విడుదల చేశారు. ''భారీ యాక్షన్ మూవీగా 'జాట్' రూపొందింది. 'పుష్ప 2: ది రూల్' సినిమాతో పాటు ప్రపంచవ్యాప్తంగా 12,500 స్క్రీన్లలో ప్రదర్శితమైన 'జాట్' టీజర్‌కి అద్భుతమైన స్పందన లభించింది. ఈ చిత్రంలోని యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయి'' అని యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: తమన్, కెమేరా: రిషి పంజాబీ, సీఈఓ: చెర్రీ, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: బాబా సాయికుమార్ మామిడిపల్లి, జయ ప్రకాశ్ రావు (జేపీ).


టాక్సిక్‌లో ఫిక్స్



● నయనతార

'కేజీఎఫ్: చాప్టర్ 1, కేజీఎఫ్: చాప్టర్ 2' వంటి చిత్రాలతో రాఖీ భాయ్‌గా పాన్ ఇండియా స్థాయిలో ఎంతో గుర్తింపు సొంతం చేసుకున్నారు యశ్. ఆ సినిమాల తర్వాత యశ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'టాక్సిక్: ఏ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్'. ఈ చిత్రానికి మలయాళ దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. వెంకట్ కె. నారాయణ, యశ్ నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ కొన్నాళ్లుగా జరుగుతోంది. అయినప్పటికీ హీరోయిన్ ఎవరనే విషయంపై చిత్రయూనిట్ ఎలాంటి ప్రకటన చేయలేదు. ఈ నేపథ్యంలో కియారా అద్వానీ, కరీనా కపూర్, నయనతార వంటి హీరోయిన్ల పేరు తెరపైకి వచ్చాయి. ఫైనల్‌గా యశ్‌కి జోడీగా నయనతార నటిస్తున్నట్లు ఈ మూవీలో కీలక పాత్ర చేస్తున్న బాలీవుడ్ నటుడు అక్షయ్ ఒబెరాయ్ మాటలతో స్పష్టత వచ్చింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అక్షయ్ ఒబెరాయ్ మాట్లాడుతూ– ''యశ్ హీరోగా నటిస్తున్న 'టాక్సిక్' సినిమా షూటింగ్‌తో ప్రస్తుతం బిజీగా ఉన్నాను. ఇందులో నయనతార కూడా భాగమయ్యారు. ఇంతకు మించి వివరాలను నేను ఇప్పుడే వెల్లడిస్తే బాగోదు కాబట్టి నన్ను ఎక్కువగా అడగకండి. త్వరలోనే గీతూ మోహన్‌దాస్ ఓ ప్రకటన చేస్తారు. అప్పటివరకు వేచి చూడండి'' అని పేర్కొన్నారు. ఇక నయనతార గురించి దర్శక–నిర్మాతల నుంచి అధికారిక ప్రకటన రావడమే ఆలస్యం. ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదల కానుంది.

అంతే తేడా!



● రవితేజ, అనంతిక

'ఇట్స్ ఓకే.. మూవ్ ఆన్ అవ్వాలిరా.. తప్పదు' అంటూ అనంతిక సనీల్‌కుమార్ చెప్పిన డైలాగ్‌తో '8 వసంతాలు' మూవీ టీజర్ ఆరంభమైంది. 'మ్యాడ్' మూవీ ఫేమ్ అనంతిక సనీల్‌కుమార్ లీడ్ రోల్‌లో నటించిన తాజా చిత్రం '8 వసంతాలు'. ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో హను రెడ్డి, రవితేజ దుగ్గిరాల, సంజన, కన్నా పసునూరి, స్వరాజ్ రెబ్బా ప్రగడ, సమీరా కిశోర్ ఇతర పాత్రలు పోషించారు. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన ఈ సినిమా టీజర్‌ని శుక్రవారం రిలీజ్ చేశారు. ''ఎవరి తుఫాన్‌లు వారికి ఉంటాయి లోపల... కొందరు బయట పడతారు, ఇంకొందరు ఎప్పటికీ పడరు... అంతే తేడా'' అంటూ కన్నా పసునూరితో అనంతిక సనీల్ కుమార్ చెప్పే డైలాగ్స్ కూడా టీజర్‌లో ఉన్నాయి. త్వరలో విడుదల కానున్న ఈ చిత్రానికి సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, కెమేరా: విశ్వనాథ్ రెడ్డి.

అఖండలో...



● సంయుక్తా మీనన్

'సింహా, లెజెండ్, అఖండ' వంటి హిట్ సినిమాల తర్వాత హీరో బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'అఖండ 2: తాండవం'. ఈ మూవీలో హీరోయిన్‌గా సంయుక్తా మీనన్ ఎంపికయ్యారు. ఈ విషయాన్ని చిత్రయూనిట్ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. ఎం. తేజస్విని సమర్పణలో 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం మహా కుంభమేళాలో జరుగుతోంది. సినిమాలోని కీలక సీన్స్ షూట్ చేస్తున్నారు. అయితే ఇప్పటివరకూ హీరోయిన్ ఎవరు? అనే విషయంపై చిత్రబృందం ప్రకటించలేదు. తాజాగా సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా ఎంపిక అయినట్లు మేకర్స్ ప్రకటించారు. సెప్టెంబర్ 25న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ చిత్రానికి సంగీతం: తమన్, కెమేరా: సి. రాంప్రసాద్, సంతోష్ డి.

వెంకటలచ్చిమి ప్రతీకారం



● పాయల్ రాజ్‌పుత్

'ఆర్ఎక్స్ 100, వెంకీ మామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, మంగళ వారం' వంటి పలు సినిమాల్లో నటించి, తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు పాయల్ రాజ్‌పుత్. తాజాగా ఆమె ప్రధాన పాత్రలో 'వెంకటలచ్చిమి' అనే పాన్ ఇండియా చిత్రం ఆరంభమైంది. ముని దర్శకత్వంలో సినిమా టికెట్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై రాజా, ఎన్ఎస్ చౌదరి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రారంభోత్సవం అనంతరం ముని మాట్లాడుతూ– ''వెంకటలచ్చిమి' కథ అనుకున్నప్పుడే పాయల్ రాజ్‌పుత్ సరిగ్గా సరిపోతారనిపించింది. గిరిజన ప్రాంతానికి చెందిన వెంకటలచ్చిమి అనే అమ్మాయి ప్రతీకారం, యాక్షన్ నేపథ్యంలో ఈ మూవీ ఉంటుంది. ఈ సినిమాని తెలుగుతో పాటు హిందీ, పంజాబీ, కన్నడ, మలయాళ, తమిళ భాషల్లో తెరకెక్కిస్తున్నాం'' అని తెలిపారు. పాయల్ రాజ్‌పుత్ మాట్లాడుతూ– ''మంగళవారం' సినిమా తర్వాత ఎన్నో కథలు విన్నా, నచ్చకపోవడంతో తిరస్కరించాను. మునిగారు 'వెంకటలచ్చిమి' కథ చెప్పగానే చాలా నచ్చేసింది. ఈ చిత్రం తర్వాత నా పేరు వెంకటలచ్చిమిగా స్థిరపడిపోతుందేమో అనేంత బలమైన కథ ఇది''అని పేర్కొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: వికాస్ బడిశా.

ప్రేమ కోసం...



● విరాజ్ రెడ్డి

విరాజ్ రెడ్డి చీలం హీరోగా నటించిన చిత్రం 'గార్డ్'. రివెంజ్ ఫర్ లవ్ (ప్రేమకోసం ప్రతీకారం) అనేది ఉపశీర్షిక. జగ పెద్ది దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మిమీ లియానార్డ్, శిల్పా బాలకృష్ణ హీరోయిన్లుగా నటించారు. అనసూయ రెడ్డి నిర్మించిన ఈ మూవీ ఫిబ్రవరిలో విడుదల కానుంది. శుక్రవారం ఈ చిత్రం టీజర్‌ని రిలీజ్ చేశారు. ''హారర్, థ్రిల్లర్ అంశాలతో రూపొందిన చిత్రం 'గార్డ్'. సుశాంత్ అనే సెక్యూరిటీ గార్డుగా విరాజ్ కనిపిస్తారు. విరాజ్ యాక్షన్, డైలాగ్ డెలివరీ ఆకట్టుకునేలా ఉంటాయి. యాక్షన్–ప్యాక్డ్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాలో లవ్ ట్రాక్ కూడా ఉంటుంది. ప్రేమ పేరుతో ఊహించని శక్తులపై హీరో చేసే పోరాటాలు ఈ సినిమాకు హైలైట్'' అని యూనిట్ పేర్కొంది.

ఓటీటీ
ఇది చూడొచ్చు

బీ కేర్‌ఫుల్...

ఓటీటీలో ఇది చూడొచ్చు అనే ప్రాజెక్ట్స్ చాలా ఉంటాయి. ప్రస్తుతం స్ట్రీమ్ అవుతున్న వాటిలో హాలీవుడ్ చిత్రం డేంజరస్ వాటర్స్ ఒకటి. ఈ చిత్రం గురించి తెలుసుకుందాం.



జీవితమన్నది క్షణభంగురం. ఏ క్షణానికి ఏమి జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. కాబట్టి అనుక్షణం అప్రమత్తత అవసరం. ఈ నేపథ్యంలోనే రూపొందిన హాలీవుడ్ సినిమా 'డేంజరస్ వాటర్స్'. ఇదో పూర్తి థ్రిల్లర్ జోనర్ మూవీ. సినిమా మొత్తం ఓ మూడు పాత్రలతో 90 శాతం సముద్రంలోనే జరిగిన కథ. సినిమాలో ఉన్నది మూడు పాత్రలే అయినా మంచి స్క్రీన్‌ప్లేతో చూసే ప్రేక్షకులను మాత్రం కట్టిపడేసే ప్రయత్నం చేశారు దర్శకుడు జాన్ బర్. ఈ సినిమా లయన్స్ గేట్ ఓటీటీ వేదికగా స్ట్రీమ్ అవుతోంది. ఇది పెద్దవాళ్లు మాత్రమే చూసే సినిమా. ఇక ఈ చిత్రకథ విషయానికొస్తే... అల్మా తన కూతురు కోసం ఓ సూపర్ వెకేషన్ ప్లాన్ చేస్తుంది. తన బాయ్ ఫ్రెండ్ డెరెక్‌తో కలిసి కూతురుతో పాటు బోట్‌లో బెర్ముడా వరకు ట్రావెల్ చేసి, సముద్రం మధ్యలో తన బర్త్ డే సెలబ్రేట్ చేసుకోవాలన్నది ప్లాన్. దీనికి కూతురు రోజ్ అయిష్టంగానే ఒప్పుకుంటుంది. ప్రయాణం మొదలైనపుడు అంతా బాగానే ఉంటుంది. దారి మధ్యలో వేరే ఒక బోట్ వీళ్లకు ఎదురుగా వచ్చి అల్మాను చంపేసి డెరెక్‌ను గాయపరుస్తారు. అనుకోకుండా జరిగిన ఈ సంఘటనలో నడి సంద్రంలో రోజ్ ఒంటరిదైపోతుంది. దాడి చేయడానికి వచ్చినవాళ్లు బోట్‌లోని రేడియోను అలాగే బోట్ ఇంజన్‌ను ధ్వంసం చేసి వెళతారు. చుట్టూ నీళ్లు తప్ప ఏమీ లేని ఆ ప్రాంతం నుండి రోజ్ ఎలా బయటపడిందనేది సినిమాలోనే చూడాలి. ఈ సినిమా చాలా నెమ్మదిగా ప్రారంభమై, ఉత్కంఠభరితంగా సాగుతూ ఊహకందని క్లైమాక్స్ ట్విస్టులతో అద్భుతంగా ముగుస్తుంది. గంటా నలభై నిమిషాల నిడివితో సాగే ఈ సినిమా ఎక్కడా బోర్ కొట్టదు. థ్రిల్లర్ జోనర్ ఇష్టపడేవాళ్లకి ఇదో సూపర్ సినిమా. మరింకేం... ఈ వీకెండ్ 'డేంజరస్ వాటర్స్'లోకి మీరూ ట్రావెల్ చేయండి.

– ఇంటూరు హరికృష్ణ